

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL


సంపుటి : 05 సంచిక : 365 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 13 - జున్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# 'మాటలకందని ఘోర విషాదం'

- కూలిన ఎయిర్ ఇండియా విమానం
- విమాన ప్రమాదంపై ముర్ము, మోదీ, రాహుల్
- విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణీకులు, 14 మంది మెడికోస్ దుర్మరణం
- విమాన ప్రమాదం నుంచి ఒకరు బయటపడ్డారు
- విమాన ప్రమాదంలో ఎవరూ బతికే అవకాశం లేదన్న అహ్మదాబాద్ పోలీసులు
- ఎవరూ బతికే అవకాశం లేదని అహ్మదాబాద్ సీపీ చెప్పినట్లు ఏపీటీఎన్ ప్రకటన
- ప్రమాద సమయంలో విమానంలో 12 మంది సిబ్బంది సహా మొత్తం 242 మంది ప్రయాణికులు
- కూలిన విమాన ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు,53 మంది బ్రిటన్ జాతీయులు
- ప్రయాణికుల్లో ఏడుగురు పోర్చుగీసు వారు, ఒక కెనడియన్
- కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ నేతలు

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి షాక్ గురైనట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రమాదంపై తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామన్నారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని విమానయాన, అత్యవసర ప్రతిస్పందన సంస్థలను సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.
కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు..అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

- మిగతా 2 లో



అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు.

## సుపరిపాలనలో మొదటి అడుగు

# కీలక హామీ అమలు

- 8 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశాం
- 8 67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
- 8 ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
- 8 గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
- 8 పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు
- 8 ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా 'తల్లికి వందనం' పథకం



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు -

మిగతా 2 లో

# కూలిన విమానంలో బ్రిటన్ జాతీయులు

- అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
- లండన్ వెళుతున్న విమానం కుప్పకూలిన వైనం
- విమానంలో 242 మంది ప్రయాణికులు
- వారిలో 53 మంది బ్రిటన్ జాతీయులుసలిపోవడంపై ద యూకే ప్రధాని కీర్ స్టార్మర్ స్పందన
- ఘటన దృశ్యాలు తీవ్ర ఆవేదన కలిగించాయన్న స్టార్మర్
- పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బ్రిటన్ ప్రధాని



లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నగరంలో కూలిపోయిన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలింది. ఇందులో 242 మంది ఉండగా, వారిలో 53 మంది బ్రిటన్ పౌరులే.ఈ ఘటనపై కీర్ స్టార్మర్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "భారతదేశంలోని అహ్మదాబాద్ నగరంలో, లండన్ బయల్దేరిన విమానం కూలిపోయిన దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. ఆ విమానంలో అనేక మంది బ్రిటిష్ జాతీయులు కూడా ఉన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు నాకు వివరిస్తున్నారు. ఈ తీవ్ర మనోవేదన కలిగించే సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రార్థనలు అండగా ఉంటాయి" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం

- 8 లండన్ లో ఉన్న భార్యను భారత్ తీసుకొచ్చేందుకు విమానం ఎక్కిన విజయ్ రూపానీ!
- 8 అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
- 8 మాజీ సీఎం విజయ్ రూపానీ పరిస్థితిపై తీవ్ర ఉత్కంఠ!
- 8 ఆయన బిజినెస్ క్లాస్ లో ప్రయాణిస్తున్నట్లు రికార్డుల్లో నమోదు




## మొదలైన బడులు

# 'సన్నబియ్యం'తో మధ్యాహ్న భోజనం

- ప్రభుత్వ బడుల్లో సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేరుతో మెనూ మార్పులు
- గాడి తప్పిన ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దింది
- పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు



వైఎస్సార్సీపీ పాలనలో గాడి తప్పిన ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దింది. పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంది. బడులు ప్రారంభించిన రోజు నుంచే నాణ్యమైన ఆహారాన్ని అందించడం మొదలు పెట్టింది. సన్నబియ్యంతో తొలిరోజే వండి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించారు నిర్వాహకులు. గతంలో పోల్చితే సన్నబియ్యంతో చేసిన అన్నం బాగుందని అంటున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో గత వైఎస్సార్సీపీ హయాంలో చోటు చేసుకున్న లోటుపాట్లను సరిదిద్దింది కూటమి ప్రభుత్వం. ఈ ఏడాది నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేరుతో మెనూ మార్పులు చేసింది. ఇందులో భాగంగా సన్నబియ్యం

- మిగతా 2 లో

## కాంగ్రెస్ చెప్పిన

# 'మార్పు' ఇదేనా?

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని మండిపాటు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య
- ప్రభుత్వం మారితే మార్పు వస్తుందన్న కాంగ్రెస్ పార్టీ
- "ఇది మార్పు కాదు,ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ

- మిగతా 2 లో

## విమాన ప్రమాదం నుంచి సేఫ్‌గా బయటపడ్డ మృత్యుంజయుడు




విమాన ప్రమాదం నుంచి ఒకరు బయటపడ్డారు

11ఏ నంబర్ సీటులోని ప్రయాణికుడు బయటపడ్డారు

ప్రస్తుతం ఆ వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు

## విమాన ప్రమాదంపై

# ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి

- 8 ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు
- 8 ఈ ఘటన కలిచి వేసిందని పేర్కొన్నారు
- 8 బాధితులను మరియు వారి కుటుంబాలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం త్వరితంగా మరియు సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కోరారు




గుజరాత్‌లోని అహ్మదాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఫ్లైట్ టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు దాదాపు 100 మందికి పైగా మరణించి ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్సులూ ఉన్నాయని భావిస్తున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఘటన కలిచి వేసిందని పేర్కొన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 200 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. వారంతా ప్రాణాలతో సురక్షితంగా

- మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?




పరిస్థితుల్లో పంచాయతీకార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి




తిరిగి రావాలని ప్రార్థనలు చేయాలని కోరారు. బాధితులను మరియు వారి కుటుంబాలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం త్వరితంగా మరియు సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని రేవంత్ రెడ్డి కోరారు. మరోవైపు ఇప్పటికే ఈ ప్రమాదంపై ప్రధాని మోడీ సమీక్షించారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, రామ్మోహన్‌కు మోడీ ఫోన్ చేసి విమాన ప్రమాదంపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని తనకు తెలియజేయాలని ఆదేశించారు.

## విమాన ప్రమాదం నుంచి సేఫ్‌గా బయటపడ్డ మృత్యుంజయుడు



విమాన ప్రమాదం నుంచి ఒకరు మృత్యుంజయులైనట్టు అహ్మదాబాద్ జీఎస్ మాలిక్ తెలిపారు. 11ఏ నంబర్ సీటులోని ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడినట్టు చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. విమాన ఘటనలో మృతుల సంఖ్య ఇప్పుడే ఏమీ చెప్పలేమన్న అహ్మదాబాద్, నివాస ప్రాంతంలో కూలినందువల్ల సంఖ్య ఎక్కువే ఉండే అవకాశముందన్నారు. విమానం కూలిన సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి ప్రయాణికుడు బయటికొచ్చినట్టు తెలుస్తోంది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

**లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య**

**242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం**

**వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్**

**మృతుల కుటుంబాలకు దేశం బాసటగా నిలవాలని పిలుపు**



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించ లేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాం. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఇది ఒక మహా విషాదంగా మిగిలింది" అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సుపరిపాలనలో మొదటి అడుగు... కీలక హామీ అమలు

### మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.

**67 లక్షల మంది పిల్లలకు లబ్ధి**

'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు."గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**1వ తరగతి నుంచి ఇంటర్ వరకు..!**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేల మంది విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సమస్య తలెత్తితే ఈ



నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 30న తుది జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో బలహీన వర్గాలకే పెద్దపీట వేశామని, జనాభా సమతుల్యతలో ఇది ఒక ముందడుగు అని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి, దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేస్తామని, కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర సంక్షేమ పథకాల అమలుపైనా ఆయన ప్రస్తావించారు.

# మొదలైన బడులు - 'సన్నబియ్యం'తో మధ్యాహ్న భోజనం




### మొదటిపేజీ తరువాయి

అందించేలా చర్యలు తీసుకుంది. పౌరసరఫరాలశాఖ గోదాముల నుంచి రాష్ట్రంలో అన్ని పాఠశాలలకు ఇవి చేరాయి. ఈనెల 11కే బడులల్లో సన్నబియ్యం ఉండేలా చూసుకున్నారు. ఇవాళ స్కూల్స్ ప్రారంభం కావడంతో విద్యార్థులకు సన్నబియ్యంతో వండిన భోజనాన్ని అందించారు.మెనూని తూచా తప్పకుండా పాటిస్తున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు పేర్కొన్నారు. గతంలో రేషన్ బియ్యం ద్వారా వంట చేసేవాళ్లమని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేశ్ చోరవతో సన్నబియ్యం రావడం సంతోషమన్నారు. ఈ బియ్యంతో వంట చేయడం సులభమని తెలిపారు. అంతేకాక అన్నం పొడి పొడిగా ఉండటం మూలంగా పిల్లలు బాగా తింటున్నట్లు వంట వారు చెప్పారు."గతంలో బియ్యం ముతకగా ఉండటంతో అన్నం ముద్దలా ఉండేది. వాటితో వండిన అన్నం తినలేక బయట పడేసేవాళ్లం. ఇప్పుడు సన్నబియ్యంతో చేసిన అన్నాన్ని అందిస్తున్నారు. భోజనం రుచికరంగా ఉంది. ఇక మేము ఇంటికి వెళ్లి తినాల్సిన పనిలేదు."కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సన్నబియ్యంతో కూడిన అన్నం పెట్టడం గొప్ప విషయమని కితాబిస్తున్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నట్లు చెప్పారు. ఒకప్పుడు పాఠశాలలు ప్రారంభమైన వారం రోజులకు విద్యార్థులకు కిట్లు, పుస్తకాలు వచ్చేవని చెప్పారు. కానీ ఇప్పుడు తొలి రోజే అన్నీ బడులకు చేరుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయులు తెలిపారు.వైఎస్సార్సీపీ హయాంలో పాఠశాలలు వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువరోజులు నిల్వ ఉన్న బియ్యం సరఫరా చేశారు. బియ్యం ముతకగా ఉండటంతో అన్నం ముద్దలా ఉండేది. వాటితో వండిన అన్నం తినలేక విద్యార్థులు బయట పారబోసేవారు. బడి పిల్లల్లో చాలామందికి ఇళ్లకు వెళ్లేవారు. దీంతో మధ్యాహ్న భోజనం అమలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు.ప్రస్తుతం పౌరసరఫరాల గోదాం నుంచే పాఠశాలలకు క్యూఆర్ కోడ్ కలిగిన సన్నబియ్యం బస్తాలు సరఫరా చేశారు. 25 కిలోల చొప్పున పోర్టిఫైడ్ బియ్యం సంచులు ప్రత్యేక ఆకర్షణంగా తయారు చేసి చేరవేశారు. దీనివల్ల నాణ్యత కలిగిన బియ్యం పాఠశాలలకు వచ్చి చేరాయి. గతంలో కొద్ది మందే పాఠశాలల్లో ఆహారం తీసుకుంటుండగా, ఇప్పుడు మరింత మంది పెరుగుతారని తోటి విద్యార్థులు చెప్పారు.

# కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం

### మొదటిపేజీ తరువాయి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం (ఏఐ171) టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదం కలిగించింది. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ప్రయాణిస్తున్నట్లు మీడియా పరంగా నిర్ధారణ అయింది. అయితే, ఈ విషయంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఈ విమానం, సమీపంలోని మేఘాని ప్రాంతంలో కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. సుదూర ప్రయాణానికి సరిపడా ఇంధనం నిండుగా ఉండటంతో, విమానం నేలకూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ మంటల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది.గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ లండన్ లో ఉన్న భార్యను భారత్ తీసుకువచ్చేందుకు ఈ విమానంలోనే లండన్‌కు పయనమయ్యారు. చెక్-ఇన్ పత్రాల ప్రకారం, ఆయన బిజినెస్ క్లాస్‌లో (సీటు నంబర్ 2డి) ప్రయాణించేందుకు మధ్యాహ్నం 12:10 గంటలకు జోన్ 1 నుంచి బోర్డింగ్ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన టికెట్ బుకింగ్ రిఫరెన్స్ 6ఎఫ్‌కే2ఎం2 కాగా, ఇ-టికెట్ నంబర్ 0982865207073గా నమోదై ఉంది. విమాన ప్రమాద తీవ్రత కారణంగా, ఇందులోని వారు ప్రాణాలతో బయటపడే అవకాశాలు అత్యంత స్వల్పం అని నిపుణులు చెబుతున్నారు.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వెల్లడించిన ప్రాథమిక వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో 230 మంది



ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు (కెప్టెన్ సుమీత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్), 10 మంది క్యాబిన్ సిబ్బంది సహా మొత్తం 242 మంది ఉన్నారు. ప్రమాద వార్త అందిన వెంటనే అగ్నిమాపక దళాలు, అంబులెన్సులు, పోలీసులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాంధీనగర్ నుంచి మూడు, వడోదర నుంచి మరో మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయి.ం

# 'మాటలకందని ఘోర విషాదం'

### మొదటిపేజీ తరువాయి

'కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి'



"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. క్షతగాత్రులకు అందుతున్న సేవల గురించి గుజరాత్ వైద్యశాఖ మంత్రిని అడిగి తెలుసుకున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలను కోరారు.విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. విమాన ప్రమాద గురించి తెలుసుకొని షాక్‌కు గురయ్యానని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.

**ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి**

మరోవైపు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విమాన ప్రమాదంపై జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాదేపుల్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్టు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కుటంబాలకు సంఘీభావం ప్రకటించారు. విమాన ఘటనపై ఫ్రాన్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపుతున్నట్టు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థియరీ మాథౌ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకు,సన్నిహితులకు భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సానుభూతి తెలిపారు. ఈ విషాదకర ఘటన కలచివేసిందని పేర్కొన్నారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఎయిర్?ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. విమాన పైలెట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్?కు 8200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఎయిర్?ఇండియా %దీ%787 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఘటన జరిగింది.అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం విమానం నుంచి భారీ పొగలు రావడంతో అటు ఎయిర్?ఇండియా, ఇటు ఎయిర్?పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు ఇంకా నిర్ధారించలేదు. ఎన్‌డీఆర్ఎఫ్, బీఎస్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టాయి.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్?పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.

**పటేల్ విమానాశ్రయం మూసివేత**

విమానం ప్రమాదంపై సర్దాల్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ వర్గాలు స్పందించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్, గాట్విక్?కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలో ప్రమాద గురైనట్లు వెల్లడించింది. ప్రమాదం నేపథ్యంలో పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసినట్లు చెప్పింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అన్ని విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది.

**సీఎంతో మాట్లాడిన అమిత్ షా**

ఈ ప్రమాదంపై గుజరాత్? ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఘటన తర్వాత అహ్మదాబాద్ చుట్టుపక్కల ఉన్న అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేశారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కోవర్టులు కొత్త వాస్తవమా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన సరిగా పనిచేయడం లేదని నలుగురైదుగురు కాంగ్రెస్ నేతలు తరుచూ ఢిల్లీ వచ్చి సోనియాగాంధీకి ఫిర్యాదు చేస్తూ ఉండేవారు. అప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండేది కనుక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆమెను కలుసుకునేందుకు నేతలు క్యూలు కట్టేవారు. ఒక రోజు సోనియాగాంధీ లోక్ సభలోనే ఒక వర్కింగ్ కమిటీ సభ్యుడితో మాట్లాడుతూ 'ఇదేమిటి? వైఎస్‌పై ఎప్పుడూ ఏవో ఫిర్యాదులు వస్తున్నాయి' అని అడిగారు. 'మేడమ్, మీ పక్కన మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, నేనూ కూర్చున్నాం. మన్మోహన్ సింగ్ ఎప్పుడూ ఎన్నికల్లో నెగ్గలేదు. చిదంబరం ఎంపీగా ఉన్న తమిళనాడులో కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలోకి రాలేదు. శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ మన పార్టీ కాదు. ప్రణబ్ ముఖర్జీ నాలాగే మొదటి సారి ఎన్నికల్లో గెలిచారు. మీరు యూపీ నుంచి గెలిచారు కాని యూపీలో మన పార్టీ లేదు. పార్టీ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతే, మరి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ మీద ఫిర్యాదులు వస్తే ఆయన అధికారం ఎలా చలాయించాలో మనం చెప్పగలమా..' అని ఆయన జవాబిచ్చారు. అందుకు సోనియా నిజమే.. అని నవ్వుతూ అంగీకరించారు. మరునాడు సెంట్రల్ హాలు గుండా వెళుతుండగా ఒక మాజీ ఎంపీ ఆమె వెంటపడి వైఎస్‌పై ఏవో ఫిర్యాదులు చేయబోతే గట్టిగా మందలించారు. 'మీకు ఇదే పనా?' అని అడిగారు. దీనితో ఆయన ఖంగుతిని వెళ్లిపోయారు. మొదట్లో వైఎస్ మాటిమాటికీ ఢిల్లీ వచ్చి రాష్ట్ర పరిణామాల గురించి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరు ఏ లేఖలు రాసినా, ఫిర్యాదులు చేసినా ఆయనను పిలిపించేవారు. కాని ఆయన క్రమంగా తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై పై చేయి సాధించారు. వారి ఎత్తులకు పై ఎత్తు వేసేవారు. అధిష్టానం వద్ద తన నిర్ణయాల గురించి గట్టిగా వాదించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును బలంగా వ్యతిరేకించేవారు. ఒక సందర్భంలో తాను రాజీనామా చేసి బెంగళూరు వెళిపోతానని చెప్పినట్లు సమాచారం. తొలి రోజుల్లో తాను అంతరాత్మగా వ్యవహరించే కేవీపీ రామచందర్‌రావుకు రాజ్యసభ టికెట్ ఇప్పించుకోలేకపోయారు. కాని క్రమంగా అధిష్టానంపై పట్టు సాధించిన తర్వాత కేవీపీకి టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. తన వర్గీయులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించుకోగలిగిన శక్తి ఆయన సంపాదించారు. కాంగ్రెస్ రాజకీయాలు అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారాయా? అధిష్టానం విన్నా, వినకపోయినా ఇప్పటికీ ఢిల్లీ వచ్చి నేతల్ని కలుసుకుని ఫిర్యాదులు చేసేవారు మాత్రం మారలేదు. సోనియాగాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిల నివేదికలకు ఎక్కువ విలువ ఇచ్చేవారు. వారు మేనేజ్ అవుతున్నారంటే మార్చేసేవారు. కాంగ్రెస్ దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో నిరంతరం అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతల హడావిడి ఎక్కువగా ఉండేది. ప్రతి పార్టీ ప్రధాన కార్యదర్శి చుట్టూ రాష్ట్రాల నేతలు తిరిగేవారు. టికెట్ కోసం ఢిల్లీలో నేతల చుట్టూ ఎలా తిరగాల్సి వచ్చేదో ఇటీవల మాజీ కాంగ్రెస్ నేత గల్లా అరుణకుమారి తన ఆత్మకథలో రాశారు. ఒక నాయకుడు తానిచ్చిన కాగితాలు క్రింద విసిరికొట్టారని చెప్పారు. రాష్ట్ర సీనియర్ నేతల అంతర్గత రాజకీయాలు తన పుస్తకంలో స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ వివిధ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన తర్వాత కూడా కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం పనిచేసే తీరు మాత్రం మారలేదు. కాంగ్రెస్ కూడా ఇప్పటి బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నట్లే లాగే వివిధ రాష్ట్రాల్లో తామే అధికారంలో ఉండాలని కోరుకునేది. 'బండి ముందుకు సాగాలంటే రెండు ఎద్దులు ఉండాలి. ఆ విధంగా కాక ఒకటి ఎద్దు, మరొకటి ఒంటె, గాడిద, కంచర గాడిదో అయితే బండి ముందుకు సాగదు..' అని రాజీవ్ గాంధీ స్వయంగా చెప్పారు. ఇటీవల రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశమైన తర్వాత తమ పార్టీలో సగం మంది నాయకులకు పైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అయితే రాహుల్‌గాంధీ చెప్పిందేమీ కొత్త విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉన్నది. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారంలో ఉన్న తమ ప్రత్యర్థి పార్టీతో అంటకాగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దిగ్విజయ్‌సింగ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో మధ్యప్రదేశ్‌లో చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఆయన సోదరుడితో సహా బీజేపీలో చేరారు. 'ఇదేమిటి సార్..' అని అడిగినప్పుడు 'మరి వారంతా ఎలా బతకాలి? అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేతలతో చేతులు కలపడం అనేది మామూలే. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఒక విజిల్ వేస్తే వారంతా మళ్లీ మా పార్టీలోకి వస్తారు చూడండి..' అని నవ్వారు. ఆయన చెప్పిన విధంగా అయిదేళ్ల తర్వాత మళ్లీ దిగ్విజయ్‌సింగ్ సోదరుడితో పాటు బీజేపీలో చేరిన అనేకమంది కాంగ్రెస్ నేతలు మళ్లీ స్వంత పార్టీలోకి వచ్చారు. అయితే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నప్పుడే ఏ విజిల్ అయినా పనిచేస్తుంది. గుజరాత్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీ ఇతర పార్టీల నేతల్ని ఎలా మచ్చిక చేసుకోవాలో, తన పార్టీని ఎలా విస్తరించాలో అన్న విషయంపై పట్టు సాధించారు. రాజకీయాల్లో అవసరాలు, ప్రయోజనాలు, ప్రలోభాలను అధిగమించి వ్యవహరించేవారు అరుదు. మొగల్స్, పోర్చుగీస్, డచ్, బ్రిటిష్ వారు దండయాత్రలు చేసి రాజ్యాలు కబళించినప్పుడు కూడా వారి అండకోసం స్థానిక రాజులు ప్రయత్నించిన

# కక్ష రాజకీయాలపైనా కమిషన్!




'సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు' అన్నారు మన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన అంతేవాసులమని చెప్పుకొనే రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో మాత్రం ఆ స్పృహ అడుగంటింది. ప్రస్తుతం రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నవారు మరీ దారుణం. తాము ఏ ప్రాజెక్టు కట్టారో, కనీసం కట్టాలనుకుంటున్నారో కూడా వారు చెప్పలేరు. కానీ, ప్రపంచ మన్ననలందుకున్న కాళేశ్వరంపై మాత్రం కక్ష కట్టారు. తెలంగాణ జలభాండాన్ని ధ్వంసం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కోసం తపస్సు చేసిన అపర భగీరథునిపై అభాండాలు వేయడానికి ఉరుకులాడుతున్నారు. ఆ మేరునగ ధీరుని మీద బురద జల్లడానికి ఎగిరెగిరి ఎల్లెంకల పడుతున్నారు. కాళేశ్వర రూపశిల్పి కీర్తిభానుడి ధగధగలను అరచేతితో అడ్డుకోవాలని ఆరాటపడుతున్నారు. ఎనభై వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ అవాకులూ చవాకులూ పేలినవారు ఇప్పుడు నిగ్గుతేలిన నిజాలపై కమిషన్లు వేస్తూ సాధింపులకు పాల్పడుతున్నారు. వేధింపులకు బరితెగిస్తున్నారు. ఔను నిజమే. కమిషన్ వేయాల్సిందే. వేస్తే గీస్తే బనకచర్ల మీద వేయాలి. తెలంగాణ నీటిని ఎక్కడెక్కడికో ఎగరేసుకుపోవాలనే చంద్రబాబు కుట్రలపై వేయాలి. ఆ బాబు తాబేదారుగా తలలూపుతున్న వారి గుట్టురట్టు చేయాలి. గోదారి గంగను ఓట్ల సేద్యానికి పారించాలనుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎత్తుగడల రంగుతేల్చాలి. సీఎం రేవంత్ రెడ్డి వంటివారు తెలంగాణను మరోసారి జలదోపిడీకి బలిచేసేందుకు ఆడుతున్న నాటకాలను కడిగిపారేయాలంటే ఓ కమిషన్ వేయాల్సిందే. కంట్లో నలుసు పడిందని కనుగుడ్డు పెరికివేస్తామా? ముల్లు దిగిందని కాలునే నరికివేస్తామా? పిల్లర్ కుంగిందని కాళేశ్వరాన్ని పడావుపెట్టి నీటి భరోసాను నీరుగారుస్తున్న నీతిమాలినతనంపై కమిషన్ వేయాలి. కేవలం కేసీఆర్‌పై ప్రతీకారంతో రగిలిపోతూ రాష్ట్ర ప్రయోజనాలకే ముప్పు తెస్తున్న రాజకీయ దిగజారుడుపై కమిషన్ వేయాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రాజెక్టులు మారవు. వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కట్టింది రాజకీయ వికృత క్రీడలో వాటిని పావులుగా వాడుకోవడానికి కాదు. ఈ విజ్ఞత కొరవడటంపై కమిషన్ వేయాలి. కాంగ్రెస్‌లో మహామహులు అంతరించి కమిషన్ 'కన్నప్పలు' మాత్రమే మిగిలారు. రాష్ట్ర మంత్రులే దీనిపై గొంతు విప్పుతున్నారు. ఈ కమీషన్ల రాజ్యంపై ఓ కమిషన్ తప్పకుండా వేయాల్సిందే. గల్లీ నుంచి ఢిల్లీ దాకా చేతులు మారుతున్న సూట్‌కేసుల కమీషన్ కక్కుర్తిని బట్టబయలు చేయాలి.కేసీఆర్ కట్టిన మహా జలనిధికి ఓ చిన్న చిల్లు పడింది. ఆ చిల్లును చిటుక్కున మూసేసి ప్రజలకు నీళ్లు అందిస్తే సరిపోతుంది. కానీ, అలా చేస్తే కేసీఆర్ ప్రాజెక్టు సరైనదే అని ఒప్పుకొన్నట్టవుతుంది. అందుకే ప్రాజెక్టుపై బురద జల్లాలి. దాన్ని ఓ మిషన్‌లా చేపట్టి, నిలబెట్టి, రాష్ట్రానికి అఖండ జలకళను సంతరించిన భగీరథంపై బట్టకాల్చి మీదేయాలి. ఇదీ యావ. ఇందుకు వారు ఎంచుకున్న మార్గం విచారణ కమిషన్. మంచిదే. నిజం వందోసారి చెప్పినా నిజమే. బంగారం మసిగుడ్డలో కట్టినా బంగారమే. రంగు మారదు. హంగు మారదు. ఏ కమిషన్ గీటురాయి మీద గీసి చూసుకున్నా నిగ్గు తేలుతుంది. మరి కాంగ్రెస్ ప్రాజెక్టుల మాటేమిటి? తెలంగాణకు పైసా పనికిరాని, ఏ మాత్రం ప్రయోజనకరంగా ఉండని ఎస్సారెస్పీ వంటి నిరర్థక ప్రాజెక్టులు కట్టిన నిర్వాకం సంగతేమిటి? శ్రీశైలం ఎడమగట్టున నిర్మించిన సపోర్టు డ్యాం ఉపయోగంలోకి రాకుండానే కూలిపోవడంతో వందకోట్లు కృష్ణార్పణం కావడంపై కమిషన్ వేయాలి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో శవాలతో సహా చిక్కుకుపోయిన భారీ యంత్రాలను బయటపడేసేందుకు కమిషన్లు వేద్దామా? కమిషన్ల మీద కమిషన్లు వేసి కూపీలు లాగుదామా? పొరుగు నీటి దోపిడీకి సంచులు మోసిన 'జీ హుజూర్-జోహుకుం' తందానాల నిగ్గు తేలుద్దామా?

# జగమెరిగిన జల విజయం



'మా తండ్రి మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత స్నానం చేయడానికి చూస్తే నీళ్లు లేవు. విద్యుత్తు కోత వల్ల మోటార్ పనిచేయడం లేదు. తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని దానికన్నా మించిన దురదృష్టం ఉంటుందా?' ఈ మాటలు వింటే పాపం దురదృష్ట వంతుడని జాలి కలుగుతుంది. ఇలాంటి పరిస్థితి అనుభవించిందెవరో అనామకుడు, సామాన్యుడు కాదు. స్వయంగా ఇప్పటి మన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి. ఇది ఎవరో పరిశోధించి కనుక్కొన్న విషయం కాదు. స్వయంగా ఆయనే అసెంబ్లీలో చెప్పిన విషయం. అసెంబ్లీ రికార్డుల్లో ఉన్న విషయం. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పల్లెల పరిస్థితి ఇది. గ్రామంలో తమకున్న పలుకుబడితో విద్యుత్తు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎలాగోలా స్నానం చేశానని ఉమ్మడి రాష్ట్రంలో నిండు సభలో టీడీపీ శాసనసభ్యునిగా స్వయంగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ఇది. పాడి పంటల మాట అటుంచి తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయడానికి కూడా నీళ్లు లేని దశ నుంచి దేశంలోనే అత్యధికంగా వరి పండించి రికార్డు సృష్టించిన స్థితికి తెలంగాణ ఊరకనే చేరుకోలేదు. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు పరిస్థితి ఎలా ఉండేది. రైతుల ఆత్మహత్యలు, కరువు, విద్యుత్తు సంక్షోభం. పదేండ్లలో తెలంగాణ రూపు రేఖలు ఊరకనే మారిపోలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్‌కు తెలంగాణలో బీడు భూములు కనిపించలేదు. కనీసం మంచినీళ్లు ఇవ్వాలనే జాలి కలుగలేదు. నల్లగొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, కలెక్టర్ 1993-94 ప్రాంతంలో హైదరాబాద్‌కు కారు పంపి మరీ రోజూ మంచినీళ్లు తెప్పించుకునేవారు. నల్లగొండ నీళ్లు తాగితే ఫ్లోరోసిస్ బారిన పడతామనే భయంతో. ఆ మధ్య ఒక మహిళ 'పెండ్లయినా పిల్లలను కనేవాళ్లం కాదు, పిల్లలు పుడితే ఫ్లోరోసిస్ బారిన పడతారనే భయం వల్ల' అని టీవీలో చెప్తుంటే విన్నవాళ్లకు ఒళ్లు జలదరించింది. సమస్య ఎంత తీవ్రంగా ఉండేదో అర్థమైంది. అలాంటి గ్రామాలకు తెలంగాణ ఏర్పడిన తర్వాత సురక్షితమైన మంచి నీళ్లు ఊరకనే రాలేదు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ బడా నాయకులు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు పొందడంలో విజయం సాధించారు కానీ, ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లు ఇవ్వలేక పోయారు. కాంగ్రెస్ చేయలేని పనిని కేసీఆర్ పదేండ్ల పాలన చేసి చూపించింది. గెలుపు కూటములకు కులం, మతం వంటి అనేక అంశాలు పనిచేస్తాయి. కళకళలాడుతున్న చెరువులు, ప్రాజెక్టులు, కోట్ల రూపాయలు పలుకుతున్న తెలంగాణ భూములు, మూడు లక్షలు దాటిన తలసరి ఆదాయం తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడి జైలుపాలైన తర్వాత రేవంత్ రెడ్డి కక్షగట్టి కమిషన్ వేయడం మినహా తెలంగాణకు మేలు చేయాలని కాదు. కాళేశ్వరంపై తొలుత కమిషన్ వేస్తే- కమిషన్ ఏ ఉద్దేశంతో, ఎందుకు వేశారో తెలుసు కాబట్టి విచారణ జరపకముందే కమిషన్ మీడియా సమావేశంలో తన అభిప్రాయాన్ని ప్రకటించి నవ్వులపాలైంది. ఈ కమిషన్ ముందే ఒక నిర్ణయానికి వచ్చిందని, తమకు ఈ కమిషన్‌పై నమ్మకం లేదని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది. చివరికి కోర్టు సైతం ఈ అభిప్రాయాన్ని అంగీకరించడంతో ప్రభుత్వం పరువూ పోయింది. ఉద్దేశం తెలిసింది. దానితో తిరిగి రిటైర్డ్ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్ వేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగంపై ఒక కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. మంచి ఉద్దేశంతో పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారు. కానీ, ఈ చట్టం పుణ్యమాని అధికారులు పనులు చేసేందుకే భయపడుతున్నారు. పనిచేస్తేనే కదా? సమాచారం ఇవ్వాలి, పనే చేయకపోతే సమాచారం ఇవ్వాల్సిన అవసరమే ఉండదు కదా అని అధికారులు భావించడాన్ని గమనించినట్టు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాజెక్టులు కడితేనే కదా? విచారణలు. కాంగ్రెస్ తరహాలో అసలు ప్రాజెక్టులు కట్టకపోతే ఏ విచారణ ఉండదు. గోదావరి జిల్లాల్లో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాలు అనేక గ్రామాల్లో కనిపిస్తాయి. గోదావరి పుష్కరాల్లో చాలామంది ఆయనకు పిండ ప్రదానం కూడా చేస్తారు. విదేశీయుడు, క్రైస్తవుడు అయినా కాటన్‌కు బ్రాహ్మణులు సైతం ఇప్పటికీ అర్ఘ్య ప్రదానం చేస్తారు. గోదావరిపై ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి గోదావరి జిల్లాలను సస్యశామలం చేశారని కాటన్‌ను ఇప్పటికీ గౌరవిస్తారు. రెండు వందల ఏండ్ల కిందట కాటన్ చేసిన మంచిని ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటారు. అయితే ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆర్థర్ కాటన్ సైతం అవినీతి ఆరోపణలు ఎదుర్కోక తప్పలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ఖర్చుచేశారని, అవకతవకలు జరిగాయని 1857లో బ్రిటిష్ పార్లమెంట్‌లో ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై విచారణ జరిగింది. రెండు వందల ఏండ్ల తర్వాత కూడా ప్రజలు కాటన్‌ను దేవుడిలా కొలుస్తున్నారు. కానీ, ఎవరు ఆరోపణలు చేశారు? ఏం ఆరోపణలు, ఎవరు విచారించారు? విచారణలో ఏం తేల్చారనేది ఎవరూ గుర్తుపెట్టుకోరు, పట్టించుకోరు. ఇప్పుడు రేవంత్ సర్కార్ సైతం తెలంగాణకు ఏమీ చేయలేక విచారణ కమిషన్‌ల పేరుతో అవినీతి బురద అంటించాలని ప్రయత్నిస్తున్నది. తప్పులు వెతకాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకుంటే ఇందిరమ్మ ఇండ్లు కాదు కదా? కనీసం మరుగుదొడ్డి (మరుగు దొడ్లు కాదు. మరుగు దొడ్డి మాత్రమే) కూడా నిర్మించలేరు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది మరణిస్తే కనీసం శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది. టన్నెల్ నుంచి శవాలను తీసే సామర్థ్యం లేని ప్రభుత్వం కాళేశ్వరం లాంటి బాహుబలి ప్రాజెక్టను నిర్మిస్తుందా? నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్ట్‌గా చాలామంది నాయకులను దగ్గరినుంచి చూసే అవకాశం లభించింది. తెలంగాణలోని ప్రతి పల్లె గురించి అవగాహన ఉన్న ఏకైక నాయకుడు కేసీఆర్. వారిలో ఇతరులకు నచ్చని గుణాలుండవచ్చు కానీ, తెలంగాణ గురించి అవగాహనలో మరే నాయకుడు దరిదాపుల్లోకి రారు. స్వయంగా చూసి చెప్తున్న మాట. కేసీఆర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దానికన్నా ముందే తన ఛాంబర్‌లో కొద్దిమంది జర్నలిస్ట్‌లకు మొత్తం తెలంగాణ స్వరూపాన్ని స్క్రీన్‌పై చూపించి వివరించారు. శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి అమర్‌తో పాటు ఆ రోజు నేనూ ఉన్నాను. గంధమల్ల ప్రాజెక్టు గురించి కేసీఆర్ చెప్తుంటే అమర్ ఏదో డౌట్ అడిగారు. తుర్కపల్లితో పాటు చుట్టుపక్కల ఏయే గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు లభిస్తుందో కేసీఆర్ గ్రామాల పేర్లతో చెప్తుంటే ఆశ్చర్యం వేసింది. ఆ గ్రామాల పేర్లు నేను చిన్నప్పుడు విన్నవి. తుర్కపల్లి నేను పుట్టిన ఊరు. పుట్టిన తర్వాత హైదరాబాద్‌కు రావడం వల్ల గ్రామం గురించి తెలియదు కానీ, మా నాన్న నోటి నుంచి ఆ గ్రామాల పేర్లు ఎన్నోసార్లు విన్నాను. అది మా ఊరు అని చెప్పాలనిపించినా, ఊరు గురించి ఏమైనా అడిగితే తెలియదంటే బాగోదని మౌనంగా ఉన్నాను. మరోసారి తెలంగాణ వచ్చిన కొత్తలో నిజామాబాద్‌లో ఒక ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత కేసీఆర్‌తో పాటు హెలికాప్టర్‌లో వస్తుంటే ఒక చోట పచ్చని పొలాలు కనిపించాయి. 'ఇది ఏ ఊరు సార్ పచ్చగా ఉంది. హైదరాబాద్ నుంచి నల్లగొండ వరకు వంద కిలో మీటర్ల వరకు భూములు పడావుపడి ఉంటాయి' అని అడిగితే పచ్చగా ఉన్న ఆ గ్రామాల పేర్లు అప్పటికప్పుడు హెలికాప్టర్‌లోనే చెప్పారు. తెలంగాణ అణువణువు గురించి ఇంతగా అవగాహన ఉన్న మరో నాయకుడు తెలంగాణలో కనిపించరు. గ్రామ రాజకీయాలు మొదలుకొని శాసనసభ్యులు, మంత్రి, పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రిగా చేసిన అనుభవం ఉన్నా తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ వెంటనే పదవి చేపట్టలేదు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో రోజుల తరబడి సమావేశమై ఒక విద్యార్థిగా వారి వారి శాఖల గురించి అడిగి తెలుసుకున్నారు. నేను సీఎంను అధికారులతో శిక్షణ తీసుకోవడం ఏమిటనే అహానికి పోలేదు. అదే రేవంత్ విషయానికి వస్తే మంత్రిగా పనిచేసిన అనుభవం లేదు. వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకొనే ఆసక్తి లేదు. రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా? నేను రియల్ ఎస్టేట్ నుంచి వచ్చినవాడిని అని సీఎం పదవి చేపట్టిన కొత్తలో రేవంత్‌రెడ్డి చెప్పిన మాట. మిగిలిన విషయాలెలా ఉన్నా తనకు అనుభవం ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్నైనా బాగు చేశాడా? అంటే అదీ లేదు. రియల్ ఎస్టేట్ రంగాన్ని నిండా ముంచేశారు. తమిళనాడులో పార్టీల మధ్య రాజకీయాలు తీవ్రంగా ఉంటాయి. జయలలిత చీరను నిండు సభలో లాగారు. వయో వృద్ధుడు అని కూడా చూడకుండా కరుణానిధిని అర్ధరాత్రి అరెస్టు చేశారు. ప్రతీకార రాజకీయాలకు తమిళనాడు పెట్టింది పేరు. అయితే, రాష్ట్ర ప్రయోజనాల విషయానికి వస్తే అన్ని పార్టీలు ఏకమవుతాయి. తెలంగాణకు అదేం దురదృష్టమో రాష్ట్రానికి మేలు చేసే విషయంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు చేతులు కలపడం లేదు. కానీ, రాజకీయ కక్ష సాధింపుల కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతులు కలిపి పనిచేస్తున్నాయి. 'కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయింది' అని ఎన్నికల ముందు ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రాజెక్టు మొత్తం కూలిపోతే బాగుండు అని కోరుకుంటుంది. కానీ, తెలంగాణకు మేలుచేసే ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేద్దామనే సోయి లేదు. విచారణ పేరుతో బురద జల్లాలనేది కాంగ్రెస్ ఎత్తుగడ. కానీ, పదేండ్ల కిందట తెలంగాణ ఎలా ఉండేది? తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ రంగంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రజల్లో చర్చ జరిగేందుకు ఈ విచారణ-నోటీసులు ఉపయోగ పడుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను విచారణ పేరుతో వేధించవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందేమో కానీ కరువు కాటకాలతో విలవిలలాడిన తెలంగాణ సస్యశామలంగా ఎలా మారిందనే చర్చ జరగడానికి ఈ విచారణ దోహదం చేస్తున్నది.

# మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్.. స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం

శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను భారతదేశంలో ప్రవేశపెట్టడానికి రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ సహకారం డిజిటల్ అంతరాన్ని పూడ్చడంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల, సరైన డిజిటల్ కనెక్టివిటిలేని ప్రాంతాల్లో కమ్యునికేషన్ సేవలను అందించేందుకు తోడ్పడుతుందని నమ్ముతున్నారు. ఇప్పటికే ఎయిర్‌టెల్ కూడా దేశంలోని తన వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కావాలంటే రెగ్యులేటరీ అనుమతులు అవసరమవుతాయి. అందుకోసం కంపెనీ ట్రాయ్ వద్ద అనుమతులకు అవసరమైన పత్రాలు దాఖలు చేసింది. దీనిపై తుని నిర్ణయం వెలువడకుముందే దేశీయ టెలికాం కంపెనీలు స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం దేశంలోని అన్ని ప్రాంతాల్లోని కస్టమర్లకు మెరుగైన కనెక్టివిటీని అందించేందుకు చేస్తున్న కృషిని హైలైట్ చేస్తుంది. జియో ఫైబర్, జియోఎయిర్ ఫైబర్ వంటి ప్రస్తుత బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను స్టార్‌లింక్ భర్తీ చేయనుంది. సాంప్రదాయ ఫైబర్ నెట్‌వర్క్‌లు విస్తరించే అవకాశం ఉన్న ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృతమైన రిటైల్ నెట్‌వర్క్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జియో యోచిస్తోంది. అందుకు అవసరమైన ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్, సర్వీస్ అవసరాలకు అనుగుణంగా కస్టమర్ సపోర్ట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తుంది. వినియోగదారులకు సరసమైన, విశ్వసనీయమైన బ్రాండ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు కంపెనీ పేర్కొంది. రిలయన్స్ జియో గ్రూప్ సీఈఓ మాథ్యూ వోమెన్ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ..'జియో బ్రాండ్‌బ్యాండ్ ఎకోసిస్టమ్‌లో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా కనెక్టివిటీని విస్తరిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుగంలో హై-స్పీడ్ బ్రాండ్‌బ్యాండ్ అవకాశాలను పెంచుతున్నాం' అన్నారు. స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్, సీఓఓ గ్విన్ షాట్వెల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతదేశ డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి జియోతో కలిసి పనిచేయడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు.

### ఇదీ చదవండి: ఎస్‌బీఐ యూపీఐ సేవల్లో అంతరాయం

### షరతులకు అంగీకారం

దేశంలో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు సంబంధించిన షరతులను స్టార్‌లింక్ అధికారికంగా ఇప్పటికే అంగీకరించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్ పొందడానికి భారత ప్రభుత్వం విధించిన నియమాలకు కట్టుబడి ఉంటానని తెలిపింది. స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశించేందుకు ఇది కీలక పరిణామమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలోని మారుమూల ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించాలని స్టార్‌లింక్ ఎప్పటినుంచో యోచిస్తోంది.

### యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేసేలా..

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ మొత్తం యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఈ సమాచారాన్ని నిర్ధారించుకోవాలి. దీనికి స్టార్‌లింగ్ అంగీకరించింది. అయితే ఇటీవల టెలికమ్యూనికేషన్స్ విభాగానికి (%ణశీ%) రాసిన లేఖలో స్టార్‌లింక్ కొన్ని షరతులను సడలించాలని అభ్యర్థించింది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత కాలక్రమేణా వాటిని పాటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం కీలకం కానుంది.

## ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి



వరంగల్ (కదిలించే వార్త) జూన్ 12: గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్ది సేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా సలహా నిచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ఇందిరమ్మ ఇళ్లుతో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

### కొయ్యడ శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



పరకాల (కదిలించే వార్త) జూన్ 12: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, దీంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర అలయకమిటి చేర్మెన్ కొలుగురి రాజేశ్వర్ రావు, సమన్వయ కమిటి సభ్యుడు చందుపట్ల రాఘవ రెడ్డి, 9వ వార్డ్ ఇంచార్జ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్, సిలువేరు చిరంజీవి, వెలదండి సురేష్, 9వ వార్డ్ అఫిసర్ బాషబోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



వరంగల్ (కదిలించే వార్త) జూన్ 12: వరంగల్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కమ్స్ కు సంబంధించి 2025-2026 సంవత్సరానికి ఇంటర్ సర్కిల్ కబడ్డీ అండ్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లను ఈ నెల 12 నుండి 14 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కబడ్డీ అండ్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన క్రీడల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల ఉద్యోగులు మానసికంగా, శారీకంగా చురుకుగా ఉంటారని, పనిలో మరింత ఉత్తేజంతో పనిచేస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగంగా ఒత్తిడి తగ్గించుకోవడానికి ఆటలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ఆటపోటీల వలన విద్యుత్ శాఖల మధ్య మరింత స్నేహ పూర్వక బంధం బలపడుతుందన్నారు. ఎవరు గెలిచినా ఓడిన అన్నతమ్ముళ్లు అనే భావన ఉండాలన్నారు. వృత్తితో పాటు మీకు ఇష్టమైన ఆటలు కొనసాగిస్తున్నారని తెలిపారు . నాకు క్రీడల అంటే చాల ఇష్టమన్నారు. గెలుపోటములు సహజమని అందరు టీం స్పిరిట్ తో ఆడాలని పిలుపు నిచ్చారు. విద్యుత్ శాఖ లో పనిచేసే ఉద్యోగులంతా ఒక ఫ్యామిలీ గా ఉండాలన్నారు. ఈ పోటీలలో కబడ్డీ 12 జట్లు, బాల్ బ్యాడ్మింటన్ 9 జట్లు పాల్గొంటాయని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్,టి.సదర్ లాల్,వి.తిరుపతి రెడ్డి , హన్మకొండ ఎస్.ఈ పి . మధుసూదన్ రావు, డి.ఈ టెక్నికల్ ఏ.విజయేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్. జగన్నాధ్,ట్రెజరర్ ఎమ్ . సంతోష్,కౌన్సిల్ మెంబెర్స్ యండి.యాకుబ్ పాషా, వి. సునీల్ కుమార్, ఈ.ప్రేమ్ కుమార్ అన్ని సర్కిళ్ల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో




పరకాల (కదిలించే వార్త) జూన్ 12: అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ , నాగారం సెక్టార్, పరకాల మండలం, పోచారం గ్రామంలో, ప్రీ స్కూల్ చిన్నారులకు అక్షరాభ్యాసం, అంగన్వాడి కేంద్రం లో పోషణ వాటిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ నారాయణ, పరకాల ఎంపీడీవో ఆంజనేయులు, ఎమ్మార్వో విజయలక్ష్మి నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి, పోచారం యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ హాజరై మూడు సంవత్సరముల చిన్నారులకి అక్షరాభ్యాసం చేయించటం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా చిన్నారులకు ఆకర్షించే విధంగా సౌకర్య వంతంగా, సురక్షితంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని చిన్నారులకు ఆటపాటలతో విద్యా నేర్పుతూ, పోషకాహారం అందించటం జరుగుతుందని అంగన్వాడిల నుండి అందించే సేవలను అందరూ సద్వినియోగం చేసుకొని చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటానికి విద్య బుద్దులు నేర్పించడానికి అమ్మ ఒడి తర్వాత అంగన్వాడి లోనే నేర్పించటం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ 3నుండి 5సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి అందించే భోజనములో అదనపు పోషకాహారం పొందే ఉద్దేశంతో మునిగ, కరివేపాకు, జమ , బొప్పాయి, ఉసిరి, చెట్లను నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పోచారం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, మంజుల, శాంత, కారోబార్ సంతోష్ కుమార్, అంగన్వాడి హెల్పర్స్, ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లితండ్రులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి సన్మానం




పరకాల (కదిలించే వార్త) జూన్ 12: ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్రం లక్ష్మణ్ లను పరకాల మండల ఆర్యవైశ్య సంఘం తరపున అరుణ ఫర్టిలైజర్స్ షాప్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘ సోదరులు వ్యాపారులు మర్యాద పూర్వకంగా కలిసి కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు సూర్యదేవర సదానందం, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీరాం రవీందర్, ఇరుకుల్ల లక్ష్మణ్, ఎర్రం విద్యాసాగర్, దేవ సతీష్, శ్రీమన్నారాయణ, పాత రవీందర్ కొండ్ల విజయ్, ఎల్లంకి సతీష్, పుల్లూరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15న తొగట వీర క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కడప (కదిలించే వార్త) జూన్ 12: ఈనెల 15న ఆదివారం ఉదయం 10 గంటలకు పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో జరిగే కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ కుల పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు తెలిపారు. సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తున్నామన్నారు. కడప నగర పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహుకరిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరు అయ్యే ఈ కార్యక్రమంలో జిల్లాలోని తొగటవీర క్షత్రియ కుల బాంధవులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం,ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురళీ కృష్ణయ్య, కోశాధికారి టేకూరి సుదర్శన్,ఉపాధ్యక్షులు చౌడం సూరిబాబు, బొలిశెట్టి వెంకటస్వామి, పల్లా బాల చౌడన్న, దొండ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల 9వ రోజ యోగాంధ్ర..



కడప (కదిలించే వార్త) జూన్ 12: కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్. జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో 9వరోజు యోగాంధ్ర గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది, యోగా టీచర్ కృష్ణయ్య యోగాసనములు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. యోగాంధ్ర లో భాగంగా ఆసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాజారావు, శ్రీరాములు రెడ్డి, చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి , అమృతరాజు, సుజాత, పద్మావతి, రోజమ్మ, అధ్యాపకులు చంద్రమౌళి,హరికృష్ణ, విద్యావతి,శ్రీనివాసశర్మ తదితర అధ్యాపకులతో పాటు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## లెప్రసీ అలవెన్స్ ఇవ్వాలి.

### కూటమి ప్రభుత్వం ప్రకటించిన రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంపు, గ్రాడ్యుటి, మెటర్నటీ సెలవుల జీవో ఇవ్వాలి.

### రాష్ట్రఅధ్యక్షులు పి. సుభాషిణి డిమాండ్.




కడప (కదిలించే వార్త) జూన్ 12: పెండింగ్ లో ఉన్న లెప్రసీ అలవెన్సులు తక్షణం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వాటికి జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగినది. నిరా హారదీక్ష శిబిరాన్ని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షరాలు పి సుభాషిణి దీక్షలు కూర్చున్న ఆశా కార్యకర్తలకు రిబ్బన్ కండువాలు వేసి శిబిరాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పి.సుభషిణి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 62 సంవత్సరములకు రిటైర్మెంట్ వయసు పెంపు, గ్రాడ్యుటి లక్షల 50 వేల రూపాయలు, మెటర్నిటీ సెలవులు వాటికి మూడు నెలలు అయినా ఇంతవరకు జీవోలు జారీ చేయ లేదని జీవోలును జారీ చేయాలని డిమాండ్ చేశారు. జీవోలు జారీ అయ్యేంతవరకు ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయకూడదని డిమాండ్ రిటైర్మెంట్ చేసిన ఎడల ప్రకటించిన తేదీ నుండి జీవో ఇచ్చిన తర్వాత వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి వేణుగోపాల్ ఎల్ నాగ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన పెండింగ్లో ఉన్న లెప్రసీ మొత్తాన్ని ఇవ్వాలని అనేక రూపాయలలో జరిగిన ఆందోళనలో డిమాండ్ చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని అన్నారు. లెప్రసీ అలవెన్స్ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలైనప్పటికీ ఆ మొత్తాన్ని ఆశాలకు ఇవ్వకుండా ప్రభుత్వానికి వాపసు పంపించామని అధికారులు చెప్పడం చాలా తక్షణం లెప్రసీ మొత్తాన్ని తెప్పించి ఆశాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మెరుగైన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు మరియమ్మ కే కల్పన నగర అధ్యక్ష కార్యదర్శులు ఏఎల్ నరసమ్మ బీ శాంతమ్మ, జిల్లా కోశాధికారి అమ్ములు, జిల్లా నాయకులు శోభారాణి జమీనా, దేవి, దోరతి ,పద్మ, వెంకట కుమారి, రోజమ్మ, సరళ, పద్మావతి, ఆరోగ్యమ్మ, రాణి, వరలక్ష్మి, కౌసల్య, జయమ్మ, వరలక్ష్మి, సువార్తమ్మ ,శ్రీదేవి, భారతి, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సి బాదుల్లా, జిల్లా నాయకులు పి. చంద్రశేఖర్ ,నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు, వృద్ధి మద్దిలేటి, మున్సిపల్ యూనియన్ నాయకులు వీరమల్లి నరసింహులు ఈశ్వరయ్య పాల్గొని సంఘీభావాన్ని మద్దతును తెలియజేయడం జరిగినది. ఆశాల సమస్యలు తక్షణం పరిష్కరించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఈవోగా కే. మాధవరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 12: వేంపల్లి గ్రామపంచాయతీ ఈవోగా కే. మాధవరెడ్డి ని నియమించారు. ఈ మేరకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మైలవరం మండలం వేపరాల గ్రేడ్- 2 గ్రామపంచాయతీ అధికారిగా పనిచేస్తున్న కే. మాధవరెడ్డి వేంపల్లి గ్రేడ్ -1 గ్రామపంచాయతీ అధికారిగా పదోన్నతి పొందారు. మార్చి 6న వేంపల్లి గ్రామపంచాయతీ ఈవోగా పనిచేస్తున్న నిమ్మకాయల. వెంకటసుబ్బారెడ్డి అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత రెండు నెలలుగా ఎవ్వరూ రాకపోవడంతో వేంపల్లి గ్రామపంచాయతీలో చెత్తాచెదారాలు, డ్రైనేజీ వ్యవస్థలు అధ్వానంగా తయారయ్యాయి. డ్రైనేజీ పారిశుద్ధ్య, వ్యవస్థలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రతి రోజు పత్రికల్లో వార్తలు రావడంతో అన్నమయ్య జిల్లా చిట్వేలు గ్రామపంచాయతీ నుంచి మే ఒకటో తేదీన రామసుబ్బారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆయన ఒక నెల మాత్రమే పనిచేసి రిలీవ్ అయ్యి యధా స్థానం చిట్వేలికి వెళ్లిపోయారు. తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఈనెల 9వ తేదీన మైలవరం మండలం వేపరాల గ్రామపంచాయతీ నుంచి కె. మాధవరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు పంపారు. అయితే ఇప్పటికి కూడా ఆయన బాధ్యతలు స్వీకరించలేదు. వేంపల్లి గ్రామపంచాయతీలో టిడిపి నేతల ఆధిపత్య పోరుతో ఏ అధికారి కూడా ఇక్కడ పనిచేసేందుకు ఇష్టపడడం లేదు. టిడిపిలో రెండు వర్గాలు ఉండడంతో అధికారులు మేము చెప్పిన మాట వినాలి... ఇంకో వర్గం మేము చెప్పిందే చేయాలి అంటుండడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. మాధవ రెడ్డి కూడా వస్తాడో రాడో తెలియడం లేదని పలువురు చెబుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో పనిచేసేందుకు కూడా ఇష్టపడడం లేదు. గ్రామపంచాయతీ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. వృద్ధులు, చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ పరిధిలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తుంగభద్ర కెనాల్ చైర్మన్ ను పరామర్శించిన టిడిపి నేతలు



వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 12: తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డిని టిడిపి నేతలు పరామర్శించారు. గత కొంత కాలంగా వెన్ను నొప్పితో బాధపడుతున్న తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో గురువారం టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు సింహాద్రిపురం మండలంలోని కసనూరు గ్రామానికి వెళ్లి జోగిరెడ్డిని పరామర్శించారు. అలాగే ఆరోగ్య పరిస్థితులపై టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పి జయరామిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కొలుకొని టిడిపి పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాలని కోరారు. రైతులు పంటలు సాగు చేసుకొనేందుకు తుంగభద్ర కెనాల్ నుండి ఆయా కాలువలకు సాగు నీటిని అందించేందుకు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటికే చెరువులకు నీటిని సరఫరా చేసి నింపుతున్నట్లు తుంగభద్ర కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డి తెలిపారు. రైతులు పంటలు సాగు చేసుకొనే విధంగా సకాలంలో నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జోగిరెడ్డిని పరామర్శించిన వారిలో పులివెందుల సర్పంచుల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు బోగ్గుల భాస్కర్ రెడ్డి, వేముల మండల టిడిపి కన్వీనర్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు చాగలేరు మహేష్ ఉన్నారు.

## డిసిసిబిలో అడ్వాన్స్ బ్యాంకింగ్ సేవలు




కడప (కదిలించే వార్త) జూన్ 12:జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లో ఖాతాదారుల సౌకర్యార్థం అధునాతన బ్యాంకింగ్ సేవలు ఇతర బ్యాంకు లాగానే అందుబాటులోకి తెచ్చినట్లు కొత్తగా బాధ్యతలు తీసుకున్న డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. డిసిసి బ్యాంకులో ఐఎంపీఎస్ అత్యవసర సేవలు, నిఫ్ట్ ఆర్టిజిఎస్ సేవలు నేటి నుంచి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గురువారం డిసివిసిబి కార్యాల యంలో బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఐఎంపీఎస్ సేవలను ప్రారంభించారు. బ్యాంకు ఖాతాదారుడు ఒక లక్ష వరకు చెల్లింపును ఒక నిమిషం లోపల చేసుకునే వీలు కలుగుతుందన్నారు.. ఈ సౌకర్యాన్ని డిసిసి బ్యాంక్ ఖాతాదారులకు అందజేసినందుకు మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒ వెంకటసుబ్బయ్య, ఆప్కాబ్ డైరెక్టర్ రాంబాబు నాయక్, నాబార్డ్ డిడిఎం విజయ్ విహారి, సీఈఓ రాజమణి, డీజీఎం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ప్రారంభం



ఆత్మకూర్ /(కదిలించే వార్త) జూన్ 12: సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆత్మకూరు మండలం ప్రజలు ఆత్మకూర్ మండల కేంద్రం నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూర్,హన్మకొండ జిల్లాలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నటి వంటి సైన్స్ గ్రూపులు ఎంపీసీ/బీపీసీ తెలుగు/ఇంగ్లీష్ లలో అడ్మిషను ప్రారంభమయినవి. అదే విధంగా సీఈసీ (తెలుగు/ఇంగ్లీష్ లో) కూడా అడ్మిషన్లు ప్రారంభమయినవి,కావున విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని తెలిపారు.

## ప్రభుత్వం తల్లికి వందనంపై విద్యార్థులకు తల్లిదండ్రులకు క్లారిటీ ఇవ్వాలి

### ఏఐఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్



కడప (కదిలించే వార్త) జూన్ 12: ప్రభుత్వం తల్లికి వందనంపై విద్యార్థులకు తల్లిదండ్రులకు క్లారిటీ ఇవ్వాలని ఎటువంటి ఆకాంక్షలు లేకుండా ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేయాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ అన్నారు గురువారం ఈ సందర్భంగా పోరుమామిళ్లలోని విద్యార్థి యువజన సంఘాల కార్యాలయం నందు అఖిల భారత విద్యార్థి సంఘం ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తారీఖున పాఠశాలలు ప్రారంభమైతే ఈ రోజున ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల పేరుతో టీడీపీ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో చదివే 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు 15వేల రూపాయలను ఇస్తామని చెప్పి చెప్పడం జరిగింది హామీని నెరవేరుస్తామని ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా నెరవేర్చాలని 15 వేల రూపాయలు కాకుండా 13 వేల రూపాయలను ప్రతి విద్యార్థికి చెల్లిస్తామని చెప్పి మరొక ప్రకటన చేయడం ఇది చాలా దారుణమైన విషయం తక్షణమే విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తా ఉన్నాం చెప్పిన విధంగా ఇంటిలో ఎంత మంది చదువుతున్న అందరికీ 15000 రూపాయలు ఇవ్వాలని ఆకాంక్షలను తొలగించాలని వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని దీనిపై క్లారిటీ ఇవ్వాలని తిరిగి జులై ఐదో తారీఖున తల్లుల ఖాతాలో అమౌంట్ ని క్రెడిట్ చేస్తామని చెప్పేసి సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారానికి తెరదింపాలని వెంటనే అమౌంటును ప్రతి తల్లి ఖాతాలకు బదిలీ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన టిడిపి సంబరాలు



కడప (కదిలించే వార్త) జూన్ 12: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కడప నగరం ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసంలో కూటమి పార్టీల నేతల సంబరాలు ఘనంగా జరుపుకున్నారని టిడిపి యువ నాయకులు కర్నాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారి మార్గనిర్దేశం, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం, పవన్ కళ్యాణ్ గారి భాగస్వామ్యంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కడపలో ప్రత్యేక వేడుకలు నిర్వహించామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు 164 సీట్లను గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నారన్నారు. అటు పోలవరం, ఇటు రాజధాని నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లను పెంచడంతోపాటు ఉచిత గ్యాస్‌పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. గత వైసీపీ పాలనలో నిరుద్యోగులను పట్టించుకోకపోవడంతో చంద్రబాబు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతున్నారన్నారు. అలాగే అన్నాక్యాంటీన్ల ఏర్పాటు, తల్లికి వందనం పథకం అమలు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతుభరోసా తదితర పథకాలకు కూడా అర్హులకు అందనున్నాయని తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలబెట్టడమే కాకుండా 2019లో తిరిగి అధికారంలోకి రావడమే కూటమి పాలకుల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలెంపల్లి సుబ్బారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి, జిలానీబాష, మన్సూర్ అలీఖాన్, సుబ్బరాయుడు తో పాటు కూటమి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## విద్యార్థి నాయకుడు వేమన అనంతపురం జిల్లా సీపీఐ (యం.యల్) లిబరేషన్ నూతన కార్యదర్శిగా నియామకం



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 12: అనంతపురం సీపీఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ జిల్లా జనరల్బాడీ మీటింగ్ అనంతపురం యన్.జి.ఓ హోమ్ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ పొలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్ రాష్ట్ర, కార్యదర్శి కామ్రేడ్ బంగారవు గారు హాజరై అనంతపురం 15 మందితో నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమాల నుండి ఎదిగిన యువ నాయకుడు కామ్రేడ్ వేమనను అనంతపురం జిల్లా కొత్త కార్యదర్శిగా నియమించబడినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగారవు పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, చిన్న వయస్సులోనే ప్రజా సమస్యలపై పోరాట పటిమ కలిగిన నాయకుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకంగా నిలిచే పోరాట శైలిని పార్టీ అభినందిస్తుంది. విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న వేమన, అనేక విద్యార్థి పోరాటాలను విజయవంతంగా నడిపించారు. తక్కువ వయసులోనే ప్రజా ఉద్యమాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల మధ్య వ్యాప్తి చేయడంలో ఆయన ఉత్సాహం మరింత శక్తిని ఇస్తుందని పార్టీ భావిస్తోంది. ఈ నియామకంతో అనంతపురం జిల్లాలో సీపీఐ (యం.యల్) లిబరేషన్ మరింత బలపడుతుందని, యువతలో విస్తృతంగా ముద్ర వేసే దిశగా ముందడుగు వేస్తుందని మేము ఆశిస్తున్నాం. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన వేమన మాట్లాడుతూ నాపై నమ్మకము ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యత ను మరింత ఉద్యమ స్ఫూర్తితో అనంతపురం జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తూ అనంతపురం నందు రైతుల , కార్మికుల, మహిళల ,విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తాము అంటూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు టి.యస్.వలి, పరశురాముడు, సుజాతమ్మ, వెంకటేష్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి "

## డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి

అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమం 22 వ రోజు నిర్వహణ






అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 12:** అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణం జంతులూరు లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. - ?ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , అడిషనల్ కమెండెంట్ కేశవరెడ్డి ,డి యస్ పి లు ,ప్రసాదరెడ్డి , వెంకటశివారెడ్డి ,మహబూబ్ బాషా ,ఇన్స్పెక్టర్ నాగేంద్ర బెటాలియన్ వైద్య అధికారి డా ఆదిశేషు ,ఆయూష్ అధికారులు డా.రామ్ కుమార్,



డా.లాల్యా నాయక్ , యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , పతంజలి రవికుమార్ ,గోవిందరెడ్డి,శర్మ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతు అందరూ యోగాంధ్ర కార్యక్రమము లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , 14 వ బెటాలియన్ కమాండెంటు ప్రభుకుమార్ ,కు ధన్యవాదాలు తెలిపారు.

# రెస్క్యూ చేయడంలో అగ్నిమాపక శాఖ ముందంజ

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ **(కదిలించే వార్త) జూన్ 12:** ఎలాంటి ఆపదలోనైనా రెస్క్యూ చేయడంలో అగ్నిమాపక శాఖ ముందంజలో ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య పేర్కొన్నారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల సదస్సు నిర్వహించారు, ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎలాంటి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ప్రజలను రక్షించడానికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. నగరాల్లో వచ్చే వరదలు కానీ, భవనాలు కూలినప్పుడు, రోడ్డు రైలు ప్రమాదాలు సంభవించినప్పుడు, లిఫ్టుల్లో ఎవరైనా ఇరికినప్పుడు వారిని కాపాడం. సెల్ఫోన్ టవర్ రేడియో టవర్స్ ఎక్కిన జనాలను కాపాడటం ఇలా అన్ని అంశాల్లో తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్ ట్రైన్ అయ్యి ఉన్నారు. ప్రజలను ఎలాంటి ఆపద నుంచైనా కాపాడేందుకు చేసే అన్ని ప్రయత్నాలను గురించి కలెక్టర్ వివరించి చెప్పారు అనంతరం అగ్నిమాపక శాఖలో ఆపద మిత్ర వాలంటీర్లు ఎంపికైనందున వారికి జాయినింగ్ సర్టిఫికెట్లు అందజేశారు, అదేవిధంగా ఉత్తమ ఆపదమిత్ర వాలంటరీ సిపతి రాజు అగ్నిమాప శాఖ ఆపదమిత్ర వాలంటీర్లకు ఆపద సమయంలో ప్రజలను, వస్తువులను ఎలా కాపాడాలి అనే అంశంపై వాలంటీర్లు తీసుకునే నిర్ణయాల గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డీఎఫ్ఓ నాగరాజు, డిడి.అన్వేష్, ఎస్ఎఫ్ఓ భద్రయ్య, అగ్నిమాపక శాఖ సిబ్బంది, ఫైర్ సిపిఆర్, సిఓటి, ఆపదమిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయండి.

విదేశీయులు 'వీసా' సమయం ముగిసిన వెంటనే వారి దేశానికి వెళ్లాలి.

రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి.



అన్నమయ్య జిల్లా,**(కదిలించే వార్త) జూన్ 12:** రాయచోటి, జూన్ 12: పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ ఆదేశాల మేరకు, నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో నాణ్యత పెంచాలని, శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. విదేశీయులు టూరిస్ట్ 'వీసా' పైన జిల్లాలోకి ప్రవేశించి 'వీసా' సమయం అయిపోయినా జిల్లాలో ఉండే వారిని గుర్తించి వారిని వారి దేశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాలు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు, గస్తీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని, స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. మహిళలు, బాలికలు, బలహీన వర్గాలపై జరిగే నేరాల పట్ల మరింత సున్నితంగా వ్యవహరించాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో, స్తానిక పోలీసు అధికారులు, రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే షుగర్ వ్యాధి

మూడు సూత్రాలను పాటించండి

జాతీయ మధుమేహ వారోత్సవం

డాక్టర్ ఎం. వైభవ్

కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్

కిమ్స్ సవీర, అనంతపురం

అనంతపురం, **(కదిలించే వార్త) జూన్ 12:** వయసుతో సంబంధం లేకుండా షుగర్ వ్యాధి చాప కింద నీరులా వ్యాప్తి చెందుతోంది. మారుతున్న జీవనశైలి తీవ్ర ప్రభావం చూపుతోంది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గతంతో పోలిస్తే ఇప్పుడు షుగర్ వ్యాధి ఉన్నవారి సంఖ్య పెరగడం చూస్తున్నం. గతంలో షుగర్ వ్యాధి వయసు పైబడిన వారిలో చూసే వాళ్లం. కానీ ఇప్పుడు అతి చిన్న వయసులో కూడా పిల్లలు సైతం షుగర్ వ్యాధికి గురవుతున్నారు. షుగర్ వ్యాధి ఉన్నదన్న విషయం తెలియకుండా జీవిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిని పరీక్షించుకోవడం ఎంతో అవసరం. షుగర్ (మధుమేహం) అనేది శరీరంలో కార్బొహైడ్రేట్లును సరైన విధంగా ప్రాసెస్ చేయలేకపోవడం వల్ల ఇన్సులిన్ లోపం లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ వల్ల ఏర్పడుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి (హైపర్ గ్లైసీమియా) పెరిగి అనేక రకాల సమస్యలు ఏర్పడతాయి. మధుమేహం అనేక రకాలుగా ఉంటుంది: టైప్1 మధుమేహం: చిన్న వయస్సులో కనిపించే ఈ రకం శరీరంలో పూర్తి ఇన్సులిన్ కొరత వల్ల వస్తుంది.

### టైప్ 2 మధుమేహం:

ఇది అత్యంత సాధారణం (~90% కేసులు). ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ మరియు ఇన్సులిన్ లోపం వల్ల కలుగుతుంది. గర్భసంబంధ మధుమేహం: గర్భధారణ సమయంలో ప్లాసెంటల్ హార్మోన్ల వల్ల ఇన్సులిన్ ప్రభావం తగ్గినప్పుడు కలిగే రకం. ఇతర రకాల



మధుమేహం: జన్యుపరమైన కారణాలు, ప్యాంక్రియాస్ సంబంధిత సమస్యలు, అధిక కాంటర్-రెగ్యులేటరీ హార్మోన్లు. భారతదేశంలో మధుమేహ ప్రబలత 11.4% కాగా, సుమారు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. వీరిలో ఇంకా 5 కోట్ల మంది రోగులు గుర్తించబడలేదు. యువతలో కూడా ఈ వ్యాధి వేగంగా పెరుగుతోంది.

### టైప్ 2 మధుమేహానికి ప్రమాదకర కారకాలు:

ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కుటుంబ చరిత్ర, వయస్సు, శారీకర వ్యాయమం చేయలేకపోవడం, పిసిఓఎస్, గర్భసంబంధ మధుమేహం. మధుమేహ లక్షణాలు కొన్ని సందర్భాల్లో స్పష్టంగా కనిపించవు. కాబట్టి, హై రిస్క్ గ్రూపుల్లో రక్తంలో చక్కెర స్థాయి తరచుగా పరీక్షించడం చాలా అవసరం. ఇది గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం, కంటి చూపు మందగించడం, లైంగిక సమస్యలు, పాదాల్లో అల్సర్స్, గాయాలు, కాలు తొలగించాల్సిన పరిస్థితుల నుంచి కాపాడుతుంది. మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం ప్రజల్లో చక్కెర పరీక్షపై (షుగర్ టెస్ట్) అవగాహన పెంచాలి, జీవనశైలి మార్పులు చాలా అవసరం, వ్యాయామం, జాగింగ్, క్రీడలు, కార్డియో వర్కౌట్స్, ఆహార నియంత్రణ, ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకుని, కార్బొహైడ్రేట్లు, కొవ్వులు తగ్గించాలి, శరీర బరువు 5-10% తగ్గించాలి, నిద్ర ప్రతి రోజు 7%-%9 గంటలు, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి, పొగతాగే అలవాటు మానేయాలి. మధుమేహం వచ్చాక, నిరంతరంగా వైద్యులను సంప్రదిస్తూ చికిత్స కొనసాగించాలి. ఇప్పుడు చాలా ఆధునిక మందులు, ఇన్సులిన్ లభిస్తున్నాయి. స్థాయిని 7% లోపు ఉంచుకోవాలి. కానీ మన దేశం గ్లోబల్ సగటు 7% కి 9.1తో ఉంది. ఇది చాలా ప్రమాదకరం. దీన్ని తగ్గించాల్సిన అత్యవసరం ఉంది.కొలవండి గమనించండి నియంత్రించండి అనే మూడు ముఖ్యమైన సూత్రాలను పాటించడం ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.మధుమేహంపై అవగాహన పెంచుకుని, రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా పరిశీలించండి. ఆరోగ్యంగా జీవించండి.

# తన్మయి హత్యకు నిరసనగా.. కదం తొక్కిన గిరిజనులు..!

అనంతలో వైసీపీ ఎస్టీ సెల్, గిరిజన నేతల ర్యాలీ

అంబేడ్కర్ విగ్రహం నుంచి

కలెక్టరేట్ వరకు కొనసాగిన ర్యాలీ

కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హెూరు

తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

రామగిరి మండలంలో అత్యాచారానికి

గురైన దళిత బాలికకు న్యాయం చేయాలి

మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న

అఘాయిత్యాలను అరికట్టాలి

తన్మయి తండ్రితో కలిసి డీఆర్ఓ

మలోలకు వినతిపత్రం అందించిన నేతలు

ర్యాలీలో పాల్గొన్న కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి

తన్మయి కుటుంబాన్ని పరామర్శించి.. మనోధైర్యం

అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 12:** గిరిజనులు కదం తొక్కారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదంటూ నినదించారు. గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు నిరసనగా వెల్లువలా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు రామగిరి మండలంలో





అనే వివరాలను ఎందుకు తెలియజేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి పభుత్వం అధికారంలోకి వచ్చాక సగటున రోజుకు ఇద్దరు మహిళలపై అత్యాచారాలు జరుగున్నాయని చెప్పారు. ఇంతటి దుర్మార్గ పాలన ఏపీలో చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. చట్టాలను, అధికారాన్ని చేతుల్లో తీసుకుని ప్రభుత్వ పెద్దలు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. తన్మయి కుటుంబ సభ్యులు నలుగురిపై అనుమానం వ్యక్తం చేశారని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. తన్మయి మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో వైఎస్ఆర్‌సీపీ, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### కలెక్టర్‌కు తీరిక లేదా? : సాకే చంద్రశేఖర్

అనంతపురం కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే రామకృష్ణకాలనీ ఉందని, అక్కడే తన్మయి కుటుంబం నివాసం ఉంటోందని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారిగా బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కలెక్టర్‌కు తీరిక లేదా? అని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులుంటే చిన్నచూపా? అని అన్నారు. తన్మయి హత్య పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిందని, కేవలం సీఐని సస్పెండ్ చేస్తే సరిపోదన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వైసీపీ హయాంలో ఇలాంటి ఘటనలు జరిగితే బాధితు కుటుంబాలకు తక్షణ సాయం అందేదని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో గిరిజన, దళితులకు న్యాయం చేస్తామని నారా లోకేష్ హామీలు ఇచ్చారని, కానీ కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిగా అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గతంలో 30







అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాల నేతలు, దళిత, గిరిజనులు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరై ర్యాలీగా కదిలారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ కాసేపు బైఠాయించారు. అనంతరం తన్మయి తండ్రి లక్ష్మీపతితో కలిసి ఆర్డీఓ మలోలకు వినతిపత్రం అందజేశారు. ఘటన జరిగిన తీరు, పోలీసుల నిర్లక్ష్యాన్ని వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం రామకృష్ణకాలనీలో నివాసముంటున్న తన్మయి కుటుంబ సభ్యులను కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి, నాయకులు పరామర్శించారు. అధైర్య పడొద్దని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




### తన్మయిది ప్రభుత్వ హత్యే : కుంభా రవిబాబు

గిరిజన విద్యార్థిని తన్మయిది ప్రభుత్వ హత్యేనని ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత సీఎం చంద్రబాబు వహించాలన్నారు. జూన్ 3వ తేదీ తన్మయి అదృశ్యమైతే తల్లిదండ్రులు మరుసటి రోజు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. అనుమానం ఉన్న వార్లు చెప్పినా సరైన రీతిలో దర్యాప్తు జరగని కారణంగా 7వ తేదీన తన్మయి శవమై కనిపించిందన్నారు. ఫొరెన్సిక్ రిపోర్ట్‌లో 5వ తేదీన తన్మయిని చంపేసి ఉండొచ్చని ఉందని, మరి రెండ్రోజులు అమ్మాయి ఎక్కడ ఉంది? ఎవరి ఆధీనంలో ఉంది?

### హెూంమంత్రి నిస్సహాయంగా మాట్లాడతారా? : అనంత

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు..హత్యలు జరుగుతుంటే నా వద్ద లాఠీ లేదు.. తుపాకీ లేదంటూ హెూంమంత్రి మాట్లాడుతున్న తీరు ఆక్షేపణీయమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించడానికే ఆమెకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. తన్మయి హత్య ఘటనలో సీఐని సస్పెండ్ చేసినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ వాళ్లు చెప్పిందే వేదంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు పని చేస్తున్నాయని మండిపడ్డారు. ఏడాది వ్యవధిలో 188 మంది మహిళలపై అత్యాచారాలు, 15 మంది మహిళల హత్యలు జరిగాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన విద్యార్థిని హత్య, దళిత అమ్మాయిపై అత్యాచారం ఘటనలు అమానుష చర్యగా అభివర్ణించారు. తన్మయి అదృశ్యం తర్వాత అనుమానితుల పేర్లు చెప్పినా సరైన దర్యాప్తు జరగలేదన్నారు. ఇది ముమ్మాటికీ సర్కారీ హత్యేనని అన్నారు. పోస్టుమార్టం కూడా సరిగా చేయలేదని, రీపోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. రామగిరి మండలంలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఈ ఘటన జరిగిన గ్రామం తెలుగుదేశం పార్టీకి పట్టున్న ప్రాంతమన్నారు. అందుకే ఎవరూ నోరు తెరవలేని పరిస్థితి ఉందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు కలిసి బాధిత బాలికతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అడ్డుకుంటున్నారన్నారు.

వేల మంది మహిళల ఆచూకీ కన్పించకుండాపోయిందని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడికి వెళ్లాడని ప్రశ్నించారు. ప్రభుత్వం తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో దళిత, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### న్యాయం జరిగే వరకు పోరాటం : శ్రీనివాసబాబు నాయక్

తన్మయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసబాబు నాయక్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దళిత, గిరిజనులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళా హెూంమంత్రి ఉన్నా మహిళలకు భద్రత లేదన్నారు. తక్షణం తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలి : గుండా సురేంద్ర

బంగారు భవిష్యత్ ఉన్న గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు గురికావడం దారుణమని మాజీ ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. ఇందులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు సాకే శ్రీనివాసులు, గోవిందు నాయక్, గుజ్జల శివయ్య, గుజ్జల లక్ష్మణ్‌కుమార్, సాకే రాజశేఖర్, రాజు నాయక్, మోహన్ నాయక్, గౌతంనాయక్, అశ్వర్థనాయక్, అంజనమూర్తి, సాకే రాజు, సాకే మురళి, సాకే శివశంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాం నాయక్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, తిక్కయ్య, మిద్దె నగేష్, గిరిజన సంఘాలు నాయకులు సాకే గోవిందు, ఆదిశేషు, సాకే చిరంజీవి, గుజ్జల నాగరాజు, వైసీపీ మహిళా నేతలు చందలేఖ, శోభాబాయి, శోభరాణి, దేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏడాది పాలనలో గొప్పలు చెప్పడం తప్ప సాధించింది ఏమీ లేదు


## పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల



కడప **(కదిలించే వార్త) జూన్ 12:** రాష్ట్రంలోని చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఏడాది పాలనలో గొప్పలు చెప్పడం తప్ప సాధించినది ఏమి లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. గురువారం కడప నగరంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచార పత్రంలా చంద్రబాబు ఏడాది విజయపత్రం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా సూపర్ సిక్స్ కి దిక్కు లేదని, రైతులను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. ఎన్నికల మానిఫెస్టో అంటే 5 ఏళ్ల కాలపరిమితి ఉండాలే తప్ప ఇష్టం వచ్చినప్పుడు అమలు చేయడం కాదన్నారు. రాష్ట్రంలో 87 లక్షల మంది విద్యార్థులు ఉంటే.. 67 లక్షల మందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పడం తగదన్నారు. ఇక అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, మహిళా శక్తి పథకం ఊసే లేదన్నారు. ఉచిత ప్రయాణం చాలా తక్కువ బడ్జెట్ పథకని, ఇలాంటి చిన్న పథకానికి కూడా అమలుకి మనసు రావడం లేదన్నారు. సూపర్ సిక్స్ కాకుండా దాదాపు 140 కి పైగా హామీలు ఇచ్చారన్నారు. ఏడాది లో బాబు సాధించిన ప్రగతి 17 వేల కోట్ల విద్యుత్ బిల్లుల భారమన్నారు. గతంలో జగన్ రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పులు చేస్తే, ఇప్పుడు బాబు సైతం అప్పులు పెంచుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేశారన్నారు. వేల కోట్ల అప్పులు ఎలా తీరుస్తారని అడుగుతున్నామన్నారు. రాష్ట్ర ప్రజలను అధికార, ప్రతి పక్షాలు ఘోరంగా మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బాబు,జగన్,పవన్ ముగ్గురు బీజేపీ తో పొత్తు ఉందని, రాష్ట్రానికి బీజేపీ మోసం చేస్తుంటే ఎందుకు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో బీజేపీ నీ వ్యతిరేకించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాష్ట్రానికి ప్రత్యామ్నాయమని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేత తులసిరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారిని దర్శించిన ముదిల్ విట్టల్

రైల్వే డిఆర్ఎం మైసూర్ డివిజన్, వీరి సతీమణి సుధీష్ణ సేన రైల్వే డిఆర్ఎం గుంటూరు డివిజన్ దేవస్థానమును సందర్శించారు



కసాపురం, **(కదిలించే వార్త) జూన్ 12:** కసాపురం శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఈరోజు ముదిల్ విట్టల్ రైల్వే డిఆర్ఎం మైసూర్ డివిజన్ మరియు వీరి భార్య సుధీష్ణ సేన రైల్వే డిఆర్ఎం గుంటూరు డివిజన్ ఇరువురు దంపతులు డిఆర్ఎంలు కావడం విశేషం ఆలయంలో ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాలును దర్శించి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి అర్చకులు రాకేష్ స్వామి ప్రత్యేక పూజలు కుంకుమార్చన సేవలు చేయడం ఆలయ ధర్మకర్తలు తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులచే డిఆర్ఎం దంపతులకు స్వామివారి వస్త్రం చిత్రపటం తీర్థప్రసాదాల తో శాలువాతో సన్మానం చేయడం జరిగినది అనంతరం ముదిల్ విట్టల్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ పుణ్యక్షేత్రాలలో ఇలాంటి దైవ మూర్తుల విగ్రహ ప్రతిమలు చూడలేదని చాలా ఖుషి గా ఉంది అని మనసుకు ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చింది ఆలయ ట్రస్ట్ వారు ఎంతో ప్రేమను చూపారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆలయ ప్రచార కార్యదర్శి సుధాకర్ రైల్వే రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చాలా సంతోషం ఈరోజు డీఆర్ఎం దంపతులు రావడం ఆలయంలో ఉన్న దేవుళ్ళ అందరినీ దర్శించి వారు ఇది మాకు మధురానుభూతిగా మాకు స్వీట్ మెమోరీగా ఉంటుందని తెలపడం చాలా సంతోషం మేము మా వంతు సహకారం అందిస్తామని తెలపడం వారి ప్రత్యేక కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం పిఏ మురళి ఓంశాంతి ప్రసాద్ శశివర్ధన్ మురళి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జనార్ధననికి జేష్టాభిషేకం పోస్టర్ను ఆవిష్కరించిన వ్యాసరాయ పీఠాధిపతి

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా వైకుంఠ వాసిని సేవలో ఒకరోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



అనంతపురం, **(కదిలించే వార్త) జూన్ 12:** అందులో భాగంగా జేష్ఠ మాసాలని పురస్కరించుకొని ఈనెల 14 తారీకు శనివారం రోజు జనార్ధననికి జైష్ఠాభిషేకం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తిరుకళ్యాణం, తిరుప్పాడ సేవ, 108 రకాల హారతులు మహా మంగళహారతి మొదలగు కార్యక్రమాలను హౌసింగ్ బోర్డ్ లోని భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతాయని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వ్యాసరాయ మఠం విద్య శీర్ష తీర్థ స్వామివారు ఈ దినం వ్యాసరాయి మఠంలో ఆవిష్కరించారు జనార్ధననికి జస్ట్ అభిషేకం అనే కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడే మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం నిలబడుతుందని సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు మీద ఉందని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు అందరి మీద ఉండాలని స్వామీజీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయభాస్కర్ మఠం మేనేజర్ రఘునాథ్ అనిల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
శుక్రవారం - 13- జూన్ -2025

## బాధ్యతలు చేపట్టిన బాయ్స్ హాస్టల్ వార్డెన్ ఆదినారాయణ



కూడేరు (కదిలించే వార్త) జూన్ 12: కూడేరులోని బాలుర వసతి గృహం వార్డెన్ గా గురువారం ఆదినారాయణ బాధ్యతలు చేపట్టారు. పామిడి మండలం నుంచి ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ గురు ప్రసాద్ బదిలీపై తాడిపత్రికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వార్డెన్ విలేకరులతో మాట్లాడారు . మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తిరిగి పిల్లలు వసతిగృహంలో చేరేలా చర్యలు చేపడతానన్నారు. అదేవిధంగా హాస్టల్ ,పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఏపీ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది:

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల నియోజకవర్గం,(కదిలించే వార్త) మే 12: శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే ఒక్క సంవత్సరంలోనే ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలైనట్లు తెలిపారు. ముఖ్యంగా పేదలకు, రైతులకు, మహిళలకు, యువతకు ఆశాజనకంగా నిలుస్తున్న ఈ పథకాలు రాష్ట్రాభివృద్ధికి దారితీస్తున్నాయని అన్నారు.

**ప్రధానంగా చేపట్టిన కార్యక్రమాలు:**

నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్ల పింఛన్ పంపిణీ %-% ఏటా రూ.34 వేల కోట్లు %ఋజ% నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉద్యోగాలు దీపం-2 ద్వారా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు %-% రూ.2684 కోట్ల వ్యయం రోడ్ల గంతు పూడ్చే కార్యక్రమంలో 20 వేల కిమీ రోడ్ల మరమ్మతులకు రూ.1200 కోట్లు మత్స్యకారులకు రూ.259 కోట్ల ఆర్థిక సాయం అన్న క్యాంటీన్లు %-% ప్రస్తుతం 203, త్వరలో మరో 61 ప్రారంభం ధాన్యం కొనుగోలుకు 8.5 లక్షల రైతులకు రూ.13,584 కోట్ల చెల్లింపు గ్రామీణ పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30,000 పనులకు శ్రీకారం %ూఖాదీ% ద్వారా రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులు %-% 4.5 లక్షల ఉద్యోగ అవకాశాలు విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర సహాయంతో రూ.12,500 కోట్లు శ్రీ సిటీ, అనకాపల్లి, రామాయపట్నం వంటి ప్రాంతాల్లో మౌలిక పారిశ్రామిక అభివృద్ధి 175 నియోజకవర్గాల్లో %మీావీజు% పార్కుల ఏర్పాటుకు పునాదులు డ్రిప్ వ్యవస్థ పై 90% సబ్సిడీతో పంపిణీ, పాడి రైతులకు షెడ్లు విద్యుత్ రంగంలో వాతావరణ అనుకూల విధానాలు %-% వేద విద్యార్థులకు, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు మహిళల రక్షణ కోసం శక్తి టీమ్‌లు, డ్రగ్స్‌పై "ఈగల్" విభాగం "తల్లికి వందనం", "అన్నదాత" వంటి పథకాలు ప్రారంభానికి సిద్ధం రాష్ట్రానికి రూ.72,000 కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70,000 కోట్ల రైల్వే అభివృద్ధి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు: మా కూటమి ప్రభుత్వం వాగ్దానాలు చేసినట్లుగానే, వార్షిక కాలపరిమితిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. శింగనమల నియోజకవర్గానికి మరింత నిధులు, అభివృద్ధి అవకాశాలు తీసుకురావడం నా ముఖ్యలక్ష్యం." అంతేకాకుండా, కేంద్రంతో సమన్వయం కలిగి రాష్ట్రానికి పెట్టుబడులు, నిధులు రాబట్టడంలో ముఖ్యమంత్రి నేతృత్వం ప్రశంసనీయం అని ఆమె పేర్కొన్నారు.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ని కలిసి సన్మానించిన

### టిడిపి సీనియర్ నాయకురాలు లక్ష్మీ నాయుడమ్మ



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 12: అనంతపురం జిల్లాకి విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ని ఆర్ అండ్ బి అతిథి గృహమునందు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ

### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.

## జిల్లాలో డ్రోన్ కెమెరాలతో నిఘా

### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: ఆయా సబ్ డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత ల సమక్షంలో డ్రోన్ల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న పోలీసులు. పేకాట, చైన్ స్నాచింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం/గంజాయి సేవించే వారిపై నిఘా వేసి చర్యలు తీసుకుంటున్నారు అంతేకాకుండా... ఎన్ఫోర్స్మెంటు వర్క్ లో భాగంగా ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి ఫైన్లు విధిస్తున్నారు.

## పోలీసులను ఆశ్రయించిన సొసైటీ డైరెక్టర్



నల్లబెల్లి (కదిలించే వార్త) మే 12: పోలీసులను ఆశ్రయించిన సొసైటీ డైరెక్టర్.నల్లబెల్లి పిఏసిఎస్ లో జరిగిన అవినీతి అరాచకాలు కోట్ల రూపాయల లో ఉన్నాయని గతంలో మండల కేంద్రంలో పోలీసులు గ్రామ గ్రామాన వెళ్లి తప్పులు రికార్డు చేసిన లక్షల రూపాయల రైతులు రుణాల గోల్మాల్ చరిత్ర మరువకముందే మరో ఘట్టం ముందుకు వచ్చింది వివరాల్లోకి వెళ్తే బత్తిని మహేష్ పిఏస్సిఎస్ డైరెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 24/02/2023 రోజున చెట్టుపల్లి మురళి పిఏసిఎస్ చైర్మన్, సీఈఓ నాగేల్లి మొగిలి చట్ట విరుద్ధంగా పాలకవర్గం అందరూ కలిసి నల్లబెల్లి పిఏసిఎస్ కు ఉండబడినటువంటి ఖాళీ స్థలం సర్వే నంబరు 380//3 లో గల విస్తీర్ణం అందాల 20 గుంటలను గుంట ఒక్కరికి 2.0 లక్షలకు గాను బేరం కుదుర్చుకుని మట్టా బిక్షపతి తండ్రి గౌరయ్య గ్రామం నాచినపల్లి మండలం దుగ్గొండి అమ్మ నీకి ఒప్పందం కుదుర్చుకుని ముందస్తు భయానగా ఐదు లక్షల రూపాయలు తీసుకున్న సంఘటనేది గతంలో జరిగింది ఇందులో ముఖ్యమా పాత్ర పోషించినటువంటి చెట్టుపల్లి మురళి, సీఈఓ నాగేల్లి మొగిలి ఇలాంటి దురాగతమైనటువంటి చర్యగా ప్రభుత్వ భూమిని అమ్ముకోవడం తప్పుడు చర్యగా విశ్వసనీయ సమాచారంతో మీడియా పత్రికలు జరిగిన ఉదంతాం పైన వార్తలు రచించడం జరిగింది ఇట్టి ప్రభుత్వ భూమిని అమ్మిన విషయం తెలిసి హుటాహుటిన డిసిఓ ఆఫీసు విచారణ చేపట్టగా చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకొని కోసం చెట్టుపల్లి మురళి, నాగేల్లి మొగిలి ఒక పథకం ప్రకారం 04/01/ 2024 డేటు అనేది వేసి ఒక తెల్ల కాగితంపై రసీదును సృష్టించి మట్టా బిక్షపతి కి బదులుగా బత్తిని మహేష్ కు 5 లక్షల రూపాయలు తీసుకున్న ముందస్తు భయాన తిరిగి ముట్ట చెప్పినట్టు ఒక పత్రాన్ని తెల్ల కాగితంపై సృష్టించారు అదే కాగితాన్ని డి సి ఓ ఆఫీస్ కు స్తబ్ధత వివరణగా సమర్పించారు. తరువాయి మరలా ఒక సంవత్సరం కావస్తుండగా ఏమి జరిగిందో తెలియని కోణంలో దీనిపైన 51 ఎంక్వైరీ కూడా చేయడం జరిగింది అట్టి రసీదు చెల్లెదు అని చెప్పి ఏదైనా సమాచారం అందుకున్నారా,సంబంధిత అధికారులు వ్యాల్యుడు వివరణ కావాలి సంబంధిత విషయమై మంచి డాక్యుమెంట్ కావాలని అడిగారా తెలియదు దానికి బదులుగా మరో డాక్యుమెంట్ను తయారుచేయడానికి సంసిద్ధమై మరలా అదే బుద్ధిని ప్రవర్తిస్తూ ఇండియన్ నాన్ జ్యుడీషియల్ ?100 విలువగల ఒక బాండ్ పేపర్ను సృష్టించి అందులో మట్టా బిక్షపతికి బదులుగా మహేష్ డబ్బులు ఐదు లక్షలు ముట్ట చెప్పినట్టు వారి ఇష్టానుసారం 06/01/2025 నాడు డబ్బులు ఇచ్చినట్టు కాగితం రాసుకొని వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోని కోసం తన యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేశారని చెప్పి మహేష్ పోలీసులను ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.అదేవిధంగా నల్లబెల్లి పిఏసిఎస్ లో జరిగిన అవినీతి అక్రమాలపై తేటతెల్లంగా బహిర్గతమైనప్పటికీడి సి ఓ ఆఫీసు అధికారులు,నల్లబెల్లి పిఏసిఎస్ పాలకవర్గంలో కొందరు కుమ్మక్కై జరిగిన తప్పిదాలను కప్పిపుచడానికి సత్వర ప్రయత్నాలు చేస్తున్నారు అని చెప్పి ప్రజలు చర్చించుకుంటున్నారు.

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం

గన్నవరంలో జరిగిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల పెట్టుబడులు,
7లక్షల ఉద్యోగులు తీసుకొచ్చారు
ఇంకా నాలుగేళ్ల టైం ఉంది..
మరింత అభివృద్ధి చూస్తారు
మా లాంటి కొత్త వారిని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి





గన్నవరం, (కదిలించే వార్త) మే 12: గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకుని ఈ ఏడాది కాలంలో అభివృద్ధి వైపుకు అడుగులు పడ్డాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన సందర్భంగా గన్నవరంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన "సుపరిపాలనకు ఏడాది" కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినప్పటికీ ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు పెంచి ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. ఇవాళ తల్లికి వందనం కింద 8,745 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వెళ్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే 7 లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చారన్నారు. ఇదంతా మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కచ్చితంగా 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదని.. కానీ ఈ ఏడాది కాలంలో ఎంతో పురోగతి కనిపించిందన్నారు. 2027లో పోలవరం పూర్తిచేసి నీరు అందిస్తానన్నారు. హంద్రీనీవా కాలువను 4500 కోట్లతో వెడల్పు చేసి హిందూపురం, కుప్పం వంటి ప్రాంతాలకు కూడా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఐదేళ్ల వినాశనం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని... ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. మరింత అభివృద్ధి చూస్తారన్నారు. మాలాంటి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రోత్సహిస్తున్నారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో సత్యనారాయణ



పరకాల /నడికూడ (కదిలించే వార్త) మే 12: ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ , నాగారం సెక్టార్, పరకాల మండలం, పోచారం గ్రామంలో, ప్రీ స్కూల్ చిన్నారులకు అక్షరాభ్యాసం, అంగన్వాడి కేంద్రం లో పోషణ వాటిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ నారాయణ, పరకాల ఎంపీడీవో ఆంజనేయులు, ఎమ్మార్వో విజయలక్ష్మి, నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి , పోచారం యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ లు హాజరై మూడు సంవత్సరముల చిన్నారులకి అక్షరాభ్యాసం చేపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా చిన్నారులను ఆకర్షించే విధంగా సౌకర్యవంతంగా సురక్షితంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని చిన్నారులకు ఆటపాటలతో విద్యా నేర్పుతూ, పోషకాహారం అందించటం జరుగుతుందని అంగన్వాడిలా నుండి అందించే సేవలను అందరూ సద్విని యోగం చేసుకొని చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటానికి విద్య బుద్ధులు నేర్పించడానికి అమ్మ ఒడి తర్వాత అంగన్వాడి లోనే నేర్పించటం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ 3నుండి 5సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి అందించే భోజనములో అదనపు పోషకాహారం పొందే ఉద్దేశంతో మునిగ, కరివేపాకు, జమ , బొప్పాయి, ఉసిరి, చెట్లను నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పోచారం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ , అంగన్వాడీ టీచర్స్, భాగ్యలక్ష్మి, మంజుల, శాంత, కారోబార్ సంతోష్ కుమార్, అంగన్వాడి హెల్పర్స్, ఏ ఎల్ ఎమ్ ఎస్ సి కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లితండ్రులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన సాధ్యం..అర్బన్ టీడీపీ నాయకులు

ఏడాదిలోపే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు పడ్డాయి
ఏడాది పాలనపై టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు
ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో వేగంగా నగరాభివృద్ధి..టీడీపీ నాయకులు



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 12: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరాభివృద్ధి అంటే ఏంటో ఏడాదిలోపు ఎమ్మెల్యే దగ్గుపాటి చూపించారన్నారు. పనికిమాలిన నాయకుడి ఐదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. సమర్థవంతుడు సీఎంగా ఉంటే పాలన ఎలా ఉంటుందో ఏడాదిలో చూశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని పింఛన్లు పెంపు, డీఎస్సీ పోస్టులు, అమ్మకి వందనం అమలు చేస్తున్నారని నాయకులు అన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నారని.. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు. బుద్ధిలేని నాయకులు అమరావతి మహిళల గురించి హీనంగా మాట్లాడారని ఇలాంటి హీనులు మళ్లీ రాకూడదని ప్రజలంటున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

## ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణల మీద జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను గుర్తించాలన్నారు. అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు టీంగా వెళ్లి పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 21.03.2007న ఇచ్చిన జీవో 386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితర అంశాలకు సంబంధించి సమీక్ష చేశారు. ప్రతినెల ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆక్రమణలను గుర్తించి వాటి తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే అవకాశం ఉందని, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, ఆర్.అండ్.బి డిఈ బాల కాటమయ్య, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

విమాన ఘటన అత్యంత బాధాకరం
మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సానుభూతి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 12: గుజరాత్ రాష్ట్రం విమాన ప్రమాద ఘటనపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్ కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఒక్కసారిగా కూలిపోవడం, ఆ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ గారితో పాటు 242మంది ప్రయాణీకులు, 10మంది క్రూ సిబ్బంది, ఇద్దరు పైలెట్లు, ఉన్నారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, మృతులకు సంతాపాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## హైదరాబాద్ లో తొండూరు మండల వాసి ఆత్మహత్య



తొండూరు(కదిలించే వార్త) మే 12: హైదరాబాద్ లో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం పాలూరు గ్రామవాసి బండి రామ మైసూరా రెడ్డి(40) ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు, బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాలూరు గ్రామానికి చెందిన రామ మైసూరా రెడ్డి ఇంటర్ వరకు చదివాడు. అనంతరం బతుకుదెరువు రీత్యా హైదరాబాద్ వెళ్లాడు. హైదరాబాద్ లో చిరుద్యోగం చేసుకుంటూనే మరోవైపు తనకున్న నాలుగు ఎకరాల పైబడి పొలంలో పంటలు సాగిస్తూ వచ్చాడు. ఇటీవల కాలంలో పంట దిగుబడి సరిగ్గా రాకపోవడం, హైదరాబాద్ లో సరైన ఉద్యోగం లేకపోవడం వంటి కారణాలతో రామ మైసూరా రెడ్డి మనస్థాపానికి గురైయ్యాడు. మరోవైపు పంట సాగుకు వెచ్చించిన అప్పుల భారం అధికమయ్యింది. సుమారు 8 లక్షల దాకా అప్పులు చేసినట్లు బంధువులు చెబుతున్నారు. ఒకవైపు అప్పులు తీర్చే విధానం లేక మరోవైపు సరైన ఉద్యోగం లేని కారణంగా రామ మైసూర్ రెడ్డి జీవితం విరక్తి చెందాడు. విధిలేని పరిస్థితులలో హైదరాబాదులో మూడు రోజుల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రభుత్వపరంగా రామ మైసూరారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా బంధువులు, కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## పశు సంవర్తక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు



పులివెందుల (కదిలించే వార్త) మే 12: పశు సంవర్తక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రగతిని పశుసంవర్ధక శాఖ అధికారులు గురువారం ఆమె నివాసానికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆమె బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగేశ్వరరావు, డాక్టర్ సుబ్బరాయుడు, పారమెట్స్, సురేష్, బాలకృష్ణ ,ఇమ్రాన్ , నాగా నాయక్ ,వలి ,తదితరులు పాల్గొన్నారు.



## కొత్త వ్యవసాయ అధికారిగా మహేష్ ...



కనేకల్ (కదిలించే వార్త) మే 12: స్థానిక వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం నందు వ్యవసాయ అధికారిగా ఏ.మహేష్ కుందుర్పి మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా కనేకల్ గ్రామంలో ఫారంకు వ్యవసాయ అధికారిగా బదిలీపై కనేకల్ గ్రామానికి రావడం జరిగింది అని అధికారులు తెలిపారు.

## విద్యా మిత్రులకు కిట్ల పంపిణీ కార్యక్రమం...





కనేకల్ న్యూస్ (కదిలించే వార్త) మే 12: గురువారం రోజున కనేకల్ మండల పరిధిలోన ఉన్న పూలచెర్ల గ్రామంలోని జెడ్ పి హెచ్ స్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్కూల్ చైర్మన్ రవి, ప్రధాన ఉపాధ్యాయులు బషీర్ అహమద్ మరియు తదితర ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు నరేష్,లక్ష్మి రెడ్డి , గురు, మంజునాథ్, నల్లంపల్లి రవి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకొని విజయోత్సవ ర్యాలీ చేపడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే ,మాజీ మంత్రి ప్రత్యేక ఆహ్వానం...

13 న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీ
టీడీపీ మిత్ర పక్షమైన బిజెపి, జనసేన లతో కలసి విజయోత్సవాలు





పుట్టపర్తి, (కదిలించే వార్త) మే 12: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో టిడిపి ,బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలతో కలసి విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీ ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి మున్సిపాలిటీలోని సత్యమ్మ ఆలయం నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. సత్యమ్మ ఆలయంలో సత్య దేవతకు కు పూజలు నిర్వహించి అక్కడి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా విద్య గిరి ఈశ్వరమ్మ పాఠశాల వరకు పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దయచేసి ఈ విజయోత్సవ ర్యాలీకి కూటమి పార్టీ లోని టీడీపీ మిత్ర పక్ష పార్టీలు బిజెపి జనసేన ,టీడీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..

# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..











చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్ధాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్ధాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్ధాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్ధాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.

కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

# ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు..

**ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?**

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..

# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళ్లు).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లుని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

**పిప్పలి ప్రయోజనాలు**

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

**సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు**

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..**

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

**ఎలా తినాలి?**

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

# "ప్రగతి కోసం, ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తోంది మంచి ప్రభుత్వం"


## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



సుపరిపాలనల తొలిఅడుగు

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, **(కదిలించే వార్త) మే 12:** "ప్రగతి కోసం, ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తోంది మంచి ప్రభుత్వం" కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యక ర్తలతో కలిసి కేక్ కట్ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి.

# మెప్మా పీడీ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి





పుట్టపర్తి నియోజకవర్గం, **(కదిలించే వార్త) మే 12:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ హాస్పిటల్ ఎదురుగా మెప్మా పీడీ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి.




# రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి..ఏఓ అన్వేష్ కుమార్

శింగనమల**(కదిలించే వార్త) మే 12:** శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న రైతన్నలు అన్నదాత సుఖీభవ కోసం ప్రతి రైతు కూడా వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.పిఎం కిసాన్ వస్తున్న రైతులతో పాటు ప్రతి రైతు కూడా అన్నదాత సుఖీభవ కోసం ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు.మండల వ్యాప్తంగా 8258 మంది రైతులు అర్హులుగా వున్నట్లు తెలియజేశారు.

# శింగనమల సిడిపిఓ గా చల్లా లలిత.



శింగనమల **(కదిలించే వార్త) మే 12:** శింగనమల మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా చల్లా లలిత బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిడిపిఓ గా విధులు నిర్వహిస్తున్న ఉమా శంకరమ్మ సాధారణ బదిలీలో భాగంగా అనంతపురం రూరల్ కు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలోఅనంతపురం అర్బన్ సిడిపిఓగా పనిచేస్తున్న చల్లా లలిత సింగనమలమండల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా బాధ్యతలు స్వీకరించారు.

# కేజీబీవీ పాఠశాల లో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



శింగనమల **(కదిలించే వార్త) మే 12:** శింగనమల మండల వ్యాప్తంగా 12.6.25, గురువారం పాఠశాలలన్నీ పునః ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ యోగేశ్వరి టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ సింగనమల సర్పంచ్ నాగ మునెమ్మ. చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కీట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆడపిల్ల చదువు అవనికే వెలుగు అని అన్నారు ఈ కార్యక్రమం లో ఎంఈఓ 1 నరసింహ రాజు. ఎం ఈ ఓ 2 శివ ప్రసాద్. కేజీబీవీ ప్రిన్సిపాల్ గీతా రాణి. కేజీబీవీ పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దక్క టిడిపి నాయకులు సి వెంకటేశు.మాసూలు చంద్రమోహన్. ఉపాధ్యాయులు. పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..

40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా పోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

# చేప గుడ్లు తింటున్నారా..? అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!

నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710